18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 26 ఫిబ్రవరి 2025 | పేజీలు 19

# నేటి నుండి మద్దానేశ్వర స్వామి ఉత్సవాలు

### 28 వ తేదీన బ్రహ్మ రథోత్సవం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని 74 ఉడేగో ళం గ్రామం వద్దవెలిసిన మద్దానేశ్వరస్వామి 81వ పశువుల జాతర, రథోత్సవ కార్యక్రమాలు రాయదుర్గం గ్రూపు దేవాలయాల, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో ఈనెల 26 బుధవారం (శివరాత్రి ) నుండి మార్చి 8వతేదీ వరకు జరుగుతాయి. ఈనెల 28 వతేదీన సాయంత్రం 4.30 గంటలకు స్వామి వారి రథోత్సవం, మార్చి 8వ తేదీన ముత్యాల పల్లకి ఉత్సవం నిర్వహిస్తారు. భక్తులకు తన మహిమలు చూపి మహిమాన్వితుడుగా పేరుప్రఖ్యాతలు సంపాదించు కున్నారు మద్దానేశ్వరుడు. అందుకే ఆయనను భక్తులు మహిమాన్వితుడిగా పిలుస్తారు. 18వ శతాబ్దంలో స్వామివారు మిట్ట మద్యాహ్నం ఇక్కడికి రావడం తో మద్దానేశ్వరు డని భక్తులు ఆరాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కళ్యాణ పట్టణం నుండి లోకకళ్యాణం కోసం ఆధ్యాత్మిక విషయాలను బోధించేందుకు బయలుదేరారు. వారిలో కర్నాటకలోని నాయకనహట్టికి తిప్పేరుద్ర స్వామి, కొట్టూరుకు బసవేశ్వర స్వామి, హరపనహళ్లికి కోలుశాంతయ్య స్వామి, కెంపయ్య స్వామి, రాయదుర్గం సమీపంలోని 74 ఉడేగోళం కు మద్దానేశ్వరస్వామి వచ్చి స్తిరపడినట్లు పెద్దలు చెబుతున్నారు. రథోత్సవం


మిగతా 2లో

- ఏళ్ల తరబడి అనంతలో పాగా
- కోట్లకు పడగలెత్తిన వైనం
- అడ్డు అదుపు లేకుండా రెండు చేతుల సంపాదన
- ఉన్నతాధికారుల కనుసన్నలలో వ్యవహారం
- మరిన్ని కథనాలతో మీ ముందుకు


# విద్యుత్ శాఖలో ఫెవికాల్ వీరులు

**అనంతపురం మేజర్ న్యూస్**

చిన్న స్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి ఉద్యోగి వరకు కూడా వారి వ్యవహారంపై ఉద్యోగులలో తీవ్ర వ్యతిరేకత నెలకొన్న నేపథ్యంలో వారు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కీలక శాఖలలో వారు అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో వారు చెప్పిందే వేదంగా మారింది. వారి అక్రమ ఆర్జనకు ప్రధాన కారకులుగా ఉద్యోగులను అనేక వేధింపులకు గురి చేస్తూ ప్రధాన కార్యాలయంలో తిష్ట వేసి ఉద్యోగుల పాలిట




**327** యూనియన్ నాయకుడు, డైరెక్టర్



అనంతపురం విద్యుత్ శాఖలో ఏళ్ల తరబడి పాగావేసిన అధికార యంత్రాంగం ఫెవికాల్ వీరులుగా మారిపో యారు. వారి అక్రమ ఆర్జనకు అడ్డు అదుపు లేకపోవడంతో కోట్లకు కోట్లు పడగలెత్తారు. ఉన్నతా ధికారుల జి హుజూర్ నేపథ్యంలో ఇష్టానుసారంగా రెండు చేతుల సంపాదించి అక్రమ ఆర్జనతో కోట్లకు పడగలెత్తారు. ప్రస్తుతం 327 యూనియన్ నాయకుడు, డైరెక్టర్ ఏళ్ల తరబడిగా ప్రస్తుతం ఇక్కడ పాగా వేసి ఏకంగా తమ కనుసన్నలలో వ్యవహారం నడవాలంటే పెద్ద ఎత్తున ఉన్నతాధికారులను సైతం ఒత్తిడిలకు గురిచేసి తమ ఇష్టానుసారంగా వ్యవహారాన్ని నడుపుతున్నారు.

మిగతా 3లో

## అందరి సమన్వయంతో...

# గవి మఠం బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం



గవి మఠం సంస్థానం సహాయ కమిషనర్, మేనేజర్ (ఇంచార్జ్) కె రాణి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖలు అధికారులు, అన్ని రాజకీయ పార్టీలు, జంగమ, వీరశైవ సంక్షేమ సమాజం, యావన్మంది ప్రజల సమన్వయంతో విజయవంతం చేద్దామని దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీ గవి మఠం సంస్థానం సహాయ కమిషనర్ అండ్ మేనేజర్ కె. రాణి ( ఇంచార్జ్ ) పిలుపునిచ్చారు. మంగళవారం తెదేపా, బిజెపి, జనసేన కూటమి నాయకులతో కలిసి సహాయ కమిషనర్ కె. రాణి మంగళవారం గవి మఠం ప్రాంగణంలో శ్రీ గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి వారి మహా రథోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు మాదినేని లక్ష్మీనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ ఆచారి, జిల్లా కార్యదర్శి సిద్ధప్ప, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్, కూటమి శ్రేణుల చేతుల మీదుగా రథోత్సవ గోడ పత్రికలు, బుక్ లెట్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ కే రాణి

మిగతా 2లో


కోరిన కోరికలు తీరుస్తూ..
భక్తుల కొంగు బంగారంగా
విరాజిల్లుతున్న శ్రీ కాశీ
విశ్వేశ్వరుడి ఆశీస్సులతో
అనంత ప్రజలు
సుఖశాంతులు...
ఆయురారోగ్యాలు...
అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలి.
సాకే రమేష్ బాబు ముఖ్య కార్యనిర్వహణ అధికారి
శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం
అనంతపురం మొదటిరోడ్డు, అనంతపురము.


ముల్లోకాల సంరక్షకుడు.. గంగను తలపై ధరించిన దేవదేవుడు..
నాట్యం చేసే నటరాజు.. ఆ గౌరీ శంకరుల ఆశీస్సులు అందరిపై
ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ.. అనంతపురం విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు,
విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు
మహాశివరాత్రి
మహోత్సవ శుభాకాంక్షలు..
ఇట్లు:
ప్రధానోపాధ్యాయులు, అనంతపురము.




## చౌక ధాన్యపు డీలర్లతో సమావేశం నిర్వహించిన డిప్యూటీ తహసిల్దార్ బసవకుమార్..

డి. హీరేహళ్ మేజర్ న్యూస్ :హీరేహాళ్ మండల కేంద్రం లో ని తాసిల్దార్ కార్యాలయ ంలో చౌక ధాన్యపు డీలర్లతో డీటీ బసవ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా డీలర్లతో మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 7 గంటల నుంచి ఎండిఓ వాహనాల నుంచి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి నెల ఎండిఓ వాహనాల నుంచి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. సందర్భంగా డీలర్ తో సమావేశమై ఆయన చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోలు వివిధ గ్రామల నుంచి వచ్చిన డీలర్లు, పాల్గొన్నారు.

## నేటి నుండి మద్దానేశ్వర స్వామి ఉత్సవాలు

▸ మొదటి పేజీ తరువాయి

సందర్భంగా ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలనుండి వేలాది మంది భక్తులు విశేషంగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తులకోసం రోడ్డు, తాగునీటి సౌకర్యాలు వున్నాయి. ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి 8వ తేదీ వరకు పశువుల జాతర ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షులు బనవరాజు, ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. పశువుల జాతర సందర్భంగా పశువులకు తాగునీటి సౌకర్యం కూడా కల్పించనున్నట్లు వారు తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 26వ తేదీన మద్దానేశ్వర స్వామికి రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు కుమార్ స్వామి తెలిపారు. రాత్రి 8 గంటలకు పురాణహరికథా శ్రవణం ఉంటుందని వారు తెలిపారు. అలాగే మండలంలోని చదం గొల్లల దొడ్డి గ్రామ సమీపంలో వున్న లింగాలబండపై వెలిసిన పశు పతినాథుని ఆలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

## గవి మఠం బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

▸ మొదటి పేజీ తరువాయి



మాట్లాడుతూ గవి మఠం బ్రహ్మోత్సవాలు 2025 మార్చి 4వ తేదీ నుంచి 2025 మార్చి 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అడ్డ పల్లకి మహోత్సవం మార్చి 7వ తేదీ శుక్రవారం జరుగునని ఇందులో భాగంగా శ్రీ శ్రీ శ్రీ జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహా స్వాములు అడ్డ పల్లకిపై ఊరేగింపుగా పెద్ద ఎత్తున గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మార్చి 5వ తేదీ దశమి ఆదివారం సాయంత్రం 4.35 నిమిషములకు మహా రథోత్సవం వేడుకగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసేందుకుముందస్తు కార్యాచరణతో చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తదుపరి మార్చి 10వ తేదీ ఏకాదశి సోమవారం రాత్రి 7.30 గంటలకు లంకా దహనం, తదనంతరం మార్చి 11వ తేదీ ద్వాదశి రాత్రి మంగళవారం అశ్వ వాహనం, వసంతోత్సవంతో రథోత్సవ వేడుకలు ముగియనున్నట్లు సహాయ కమిషనర్ కె. రాణి తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో అన్ని శాఖల అధికారులతో గవి మఠం బ్రహ్మోత్సవాలు సాఫీగా జరిగేందుకు సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విట్టల్ రుక్మిణి అనాథ వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు డి ఎర్రి స్వామి, తెదేపా నాయకులు నెట్టెం రాంబాబు, ఇంద్రావతి మాజీ సర్పంచులు వెంకటేశులు, ఓబులేసు, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, వార్డు సభ్యులు పార్టీ నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, చంద్ర బోస్, గుర్రం నరేష్, మాజీ ఎంపీటీసీ ఎన్. చంద్రమౌళి, తాజుద్దీన్, ఈడిగ విశ్వనాథ్, గవి మఠం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నమో గవి సిద్దేశ్వర

**మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పోలీసులు**

**నిర్ణీత ప్రదేశాలలో పార్కింగ్ నిర్దేశించిన పోలీసులు**

**సీఐ వెంకటరమణ, పర్యవేక్షణ, ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు**

డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన గవి సిద్దేశ్వరుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వబోతున్నారు. ప్రతి సంవత్సరం అనా వాయితీ మాదిరిగాను ఈ సంవత్సరం కూడా పటిష్ట బందోబస్తు నడుమ భక్తులకు ఏర్పాట్లు చేశారు పోలీసులు. రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ పర్యవేక్షణలో, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 30 మంది సిబ్బంది తో ప్రతిష్ట బందోబస్తు నడుమ మహా శివరాత్రి ఉత్సవాలకు పోలీసులు నడుం బిగించారు. ఈ క్రమంలోని గవి సిద్దేశ్వరునికి ఉదయం నుంచి కర్ణాటక తో పాటు, ఆంధ్ర తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు ఆలయ అధికారులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలను పోలీసులను నిర్ణయిత ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేశారు



ఆ ప్రదేశంలో మాత్రమే వాహనదారులు పార్కింగ్ చేయాలని పోలీసులు కోరారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ఉండే మొదటగా కోనలో స్థానాలు ఆచరించి 108 లింగాల చుట్టూ తిరుగుతూ, గవి సిద్దేశ్వరుని నమస్కరిస్తే కోరికలు తీరుస్తాయని ప్రజల నమ్మకం. గవి సిద్దేశ్వరునికి బుధవారం ఉదయం నుంచి ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు నిర్ణీత ప్రాంతంలో పార్కింగ్ వదిలిన చోటు మాత్రమే వాహనదారులు వదలాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు నిర్వహించారు.

# అనధికార లేఔట్లకు ఆస్కారమే లేదు..

**సంపూర్ణ పారదర్శకంగా అహుడా పరిపాలన...**

**నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...**

**క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న రెండు ఎన్ఫోర్స్మెంట్ బృందాలు...**

**అన్ని లేఔట్లను జల్లడి పడతాం.. భారీ జరిమానాలు విధిస్తాం...**

**అహుడ చైర్మన్ టీసీ వరుణ్ హెచ్చరిక...**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో వేసిన, వేయబోతున్న ప్రతి లే ఔట్ కు నియమ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరి. అనధికారికంగా లేఅవుట్ లు వేసేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని అహుడ చైర్మన్ టీసీ వరుణ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన అహుడ అధికారులతో కలిసి అనాథరైజ్డ్ లేఅవుట్ల అంశం గురించి సమీక్షించారు. అహుడ పరిధిలోని 57 మండలాలు, 993 గ్రామపంచాయతీలో ఎక్కడెక్కడ లేఅవుట్లు వేశారు.. వాటిలో అనుమతులు ఎన్నింటికి ఉన్నాయి.. ఎందరు అనుమతులు తీసుకోకుండా వెంచర్లు వేశారన్న అంశం గురించి చర్చించారు. ఇప్పటికే ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో కూడిన రెండు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ బృందాలు అహుడ పరిధిలో పర్యటిస్తున్నాయని, ఎక్కడ అనాథరైజ్డ్ లేఅవుట్లు ఉన్న ముందుగా వాటిని తొలగించిన అనంతరం



నోటీసులను పంపడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని అధికారులు చైర్మన్ టిసి వరుణ్ దృష్టికి తీసుకొచ్చారు. అనధికార లేఔట్ల విషయంలో ఎవరిని ఉపేక్షించే పరిస్థితి లేదని, ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. అలాగే ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు హోర్డింగులు ఏర్పాటు చేయడంతో పాటు మీడియా, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రెండు ప్రత్యేక బృందాలతో పాటు తాను కూడా వైస్ చైర్పర్సన్ , జాయింట్ కలెక్టర్ తో కలిసి అహుడా పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని, అలాగే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు, ఈ ఓ పిఆర్డి లు, డిఎల్పిఓ లు, డిపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా అనాథరైజేడ్ లేఅవుట్ లను జల్లడి పట్టి భారీ జరిమానాలు విధించడంతో పాటు సులభతరమమైన అహుడ అనుమతుల గురించి వివరిస్తామన్నారు. సంపూర్ణ పారదర్శకంగా అహుడ పరిపాలన అందించడమే లక్ష్యంగా అధికార సిబ్బందితో కలిసి సమష్టిగా పని చేస్తామని చైర్మన్ టి సి వరుణ్ పునరుద్ఘాటించారు. సమావేశంలో ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పై ప్రజల్లో అవగాహన తీసుకురావడమే లక్ష్యం : ఎస్సై శివ

**"మరి మీరు?" అనే పోస్టర్లు ఆవిష్కరించిన తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నా తరుణంలో మండల ప్రజల సైబర్ నేరగాళ్లు ఉచ్చులో చిక్కు కోకుండా అవగాహన తీసుకొని రావడమే లక్ష్యం అని ఎస్ఐ శివ స్పష్టం చేశా రు. ఎంఆర్సి బిల్డింగ్ ఆవరణంలో మంగళవారం తహసిల్దారు షర్మిల, ఎంఎ డీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ సూపర్వైజర్ సురేఖ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎస్సై శివ ఆధ్వర్యంలో మరి మీరు? అనే స్టిక్కర్లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నిరక్షరాస్యులు నుండి ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ నేరాలు పట్ల అవగాహన చేయ డమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కొన్ని సంవత్సరాల నుండి సాధారణ దొంగతనాలు కంటే సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయనిఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం చేసేందుకు మండల పోలీసు కొన్ని సలహాలు, సూచనలు చేస్తున్నారని, ప్రజలందరూ ఆన్లైన్లో అధికంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్టాక్ మార్కెట్లో తక్కువ పెట్టుబడితే ఎక్కువ లాభాలు వస్తాయి మా యాప్ ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసినట్లయితే మాకు ముందే ఏ స్టాక్ లో ఎంత ఎక్కువ రిటర్న్ వస్తాయో మాకు ముందే తెలుస్తుందని చెప్పి మోసం చేయడానికి ప్లాన్ వేస్తున్నారని, వర్క్ ఫ్రం హోం లేదా పార్ట్ టైం జాబ్ ద్వారా వచ్చే ప్రకటనలు నమ్మొద్దని అన్నారు మీరు సైబర్ మోసగాళ్లు బారిన పడ్డారని తెలిస్తే వెంటనే సైబర్ క్రైమ్ ట్రో ల్ ఫ్రీ నెంబర్ 1930కి సైబర్ క్రైమ్ పోర్టల్ కు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ శివ తెలిపారు. ఈ పోస్టర్లను ఆటోలకి అతికించి ప్రజల్లో అవగాహన తేవడానికి కృషి చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## పంటల సాగుతో ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి : సైంటిస్ట్ యుగంధర్



కుందుర్పి, మేజర్ న్యూస్ : మంచి పంటలు సాగు చేస్తూ ప్రభుత్వం సబ్సిడీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణదుర్గ కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ యుగంధర్ రైతులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో కుసుమగిరి ఉత్పత్తిదారుల కంపెనీ కార్యాలయంలో ఉద్యానవన అధికారి గౌసియా అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉద్యనవన పంటలు మరియు ప్రభుత్వ రాయితీలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ యుగంధర్ మాట్లాడుతూ 2024 - 25 సంవత్సరంలో ఎస్సి, ఎస్టీ రైతులకోసం ఉద్యాన శాఖ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించ్చారు. ఉద్యానవన పంటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు మరియు తెగుళ్లు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యనాధికారిని గౌసియా మాట్లాడుతూ ఉద్యానావన శాఖ(2024-25) ఆర్థిక సంవత్సరం అమలు చేయు పథకాల తెలుపుతూ తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు, మినీ ట్రాక్టర్లు, మల్చింగ్ మరియు స్టేకింగ్ పద్ధతిలో కూరగాయల పంటలు సాగు చేస్తున్నట్లయితే 40-50% రాయితీ, మామిడి సాగు చేసే రైతులకు "మ్యాంగో ఫ్రూట్ కవర్స్" కూడా 50% రాయితీ ఉందని ఒక కవర్ ధర రూ.2ల ఇలా రైతుకు ఒక హెక్టారుకు రూ.10లు వేలు రాయితీ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ఉద్యాన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమగిరి ఉత్పత్తిదారుల డైరెక్టర్ డిఎం నరసింహమూర్తి, సిఈఓ ఆర్ఎస్కె అధికారి, అనేక మంది రైతులు పాల్గొనడం జరిగింది.

# రెవెన్యూ జలగ..!!

- వసూళ్లలో ఆ వీఆర్ఓ బరితెగింపు
- చేయాల్సిన పనికి నేరుగా క్యాష్, ఫోన్ పే వసూళ్లు
- తల్లడిల్లుతున్న అన్నదాతలు, సామాన్య ప్రజలు
- అన్నీ తెలిసినా మౌనంగా తహశీల్దార్

అనంతపురం, మేజర్ న్యూస్ : నాపై జిల్లా ఉన్నతాధికారే తప్పు చేస్తున్నాడు నేనెంత. ఆయనపై లేని చర్యలు నాపై ఉంటాయా.? అయినా మేము వసూలు చేసిన ఆ అక్రమ వసూళ్ల డబ్బులు పై స్థాయి వరకు ఇవ్వాల్సి ఉంది. తప్పదు వసూళ్లు చేస్తాం, చేయాల్సిన అవసరం కూడా ఉంది. మీరు ఇస్తేనే పని జరుగుతుంది. లేదంటే కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సిందే!!.. అంటూ ఉన్నది ఉన్నట్లుగా ఆ మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారి అందరితో చెబుతూ బాహాటంగా అక్రమ వసూళ్లకు తెర లేపాడు. ఆ వసూళ్లు కూడా ఏ స్థాయిలో ఉన్నాయంటే ఆ రెవెన్యూ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఓ టీస్టాల్‌లో అక్రమ వసూళ్లకు కేంద్రంగా దుకాణం తెరిచాడు.

**ఫోన్ పే ద్వారా డబ్బు వసూలు!!**

కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే రైతులు, సామాన్య ప్రజలకు ఓ



ఉన్నత అధికారి పేరు చెప్పి చుక్కలు చూపిస్తున్నాడు. ఎంతో మంది రైతులు ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించిన వారి పనులు కూడా చేయకపోవడంతో వారంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిసింది. డబ్బు తీసుకొని కూడా పనిచేయకపోగా తమనే మళ్లీ బెదిరిస్తున్నాడని మరికొందరు రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఉద్యోగం లోకి రాకముందు ఈ గ్రామ రెవెన్యూ అధికారి ఆర్మీలో ఉద్యోగిగా పని చేసేవాడని, అక్కడున్న నీతి నిజాయితీని పక్కనపెట్టి అక్రమ సంపాదనే లక్ష్యంగా ఇక్కడికి చేరుకున్నాడని అత్యంత విశ్వసనీయ వర్గాలద్వారా అందిన సమాచారం.

ఈ గ్రామ రెవెన్యూ అధికారి రైతుల నుండి ఫోన్ పే ద్వారా తీసుకున్న ఆ ఆధారాలను ఈ కథనం వెంట జతపరుస్తు న్నామ. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఆ మండలంలోని రెవెన్యూ అక్రమ వసూళ్ల లీలలపై విచారణకు ఆదేశించి అన్నదాతలు సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలు ఉచితంగా అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

## మహా శివరాత్రిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తోలు తీస్తా..!

**దేవస్థానంను సందర్శించిన సీఐ రాజు**

**పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు**



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన జోడీ లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా భారీ బందోబస్తు నిర్వహిస్తామని మంగళవారం కూడేరు సీఐ రాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ రాజు శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, విలేకరులతో మాట్లాడుతూ ఆ దేవాలయం లోపల ప్రాంగణంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహిస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే "తోలు తీస్తా" నని విలేకరులకు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ రాజు తోపాటు ఆలయ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ఫెవికాల్ వీరులు

» మొదటి పేజీ తరువాయి

వారు యమకింకరులుగా మారారు. వీరికి ఉన్నతాధికారుల అండదండలు ఉండడంతో వీరి వ్యవహారం అత్యంత చాకచక్యంగా కొనసాగుతోంది. 327 యూనియన్ కు సంబంధించిన డైరెక్టర్ తన రెండు చేతుల సంపాదిస్తూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న తీరుపై ఉద్యోగ సంఘాలతో పాటు ఉద్యోగులు కూడా తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. వారి పట్ల వస్తున్న అవినీతి అక్రమాల చిట్టాపై త్వరలో నేటి దినపత్రిక సూర్య మరిన్ని కథనాలను ప్రచురిస్తుంది.

## విద్యార్థినులకు రుచికరమైన భోజనం అందించాలి

**గిరిజన గురుకుల పాఠశాల తనిఖీలో ఎంపీ అంబికా**

**అంబికా ఫౌండేషన్ ద్వారా 9 ,10 తరగతి విద్యార్థినులకు పరీక్షల సామాగ్రి పంపిణీ**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినిలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలను మంగళవారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పాఠశాలలో భోజన వసతి ఏ విధంగా ఉంది, అన్ని వసతులు కలిపిస్తున్నారా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ గురుకుల పాఠశాలలో చదివే ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిదీ విద్యార్థులకు సరైన సమయంలో అందజేయాలని ప్రిన్సిపల్ కి సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పిల్లలకు చక్కటి క్రమశిక్షణ నేర్పించాలని, పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచేటట్లు కృషి చేయాలని



తెలియజేశారు. ఈ సందర్భంగా భోజనం బాగున్నదని సంతృప్తిని వ్యక్తం చేశారు. చిన్న చిన్న మార్పులు చేస్తే భోజనం మరింత రుచిగా ఉంటుందని వంట వారికి సూచించారు. తాను ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని అధికారులకు మరియు ఉపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎంపీ భోజనం చేశారు. విద్యార్థులు ఏ సమయం అయినా ఏదైనా అవసరం ఉంటే తనను సంప్రదించవచ్చని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు అంబికా ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులను పంపిణీ చేశారు. త్వరలోనే పాఠశాలలో విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేస్తామని ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు, ప్రిన్సిపాల్ పార్వతి, రిటైర్డ్ హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు హాజరయ్యారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ డొనేట్ చేసిన జయన్న

**పదవ తరగతిలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు... పరీక్షలపై ఆందోళన వద్దు**



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురుకుల పాఠశాల హిందూపురంలో పదవతరగతి విద్యార్థులకు సరస్వతి పూజ మరియు ఫేర్ వెల్ డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ మధుసూదనరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న మరియు రిటైర్డ్ అధ్యాపకులు శబరయ్య మరియు రమణ బాబు, హాజరయ్యారు. జయన్న విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇస్తూ సమస్యలను సవాళ్లు గా స్వీకరించి కష్టపడి ఇష్టపడి చదివి మంచి మార్కులు తో పాస్ అయితే మంచి భవిష్యత్తు ఉంటుంది. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఒత్తిడిని వీడి ప్రశాంతంగా ఉండాలని అప్పుడే మీరు మంచి ఉత్తీర్ణత సాధించేందుకు అవకాశం ఉంటుంది అని చెప్పారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు క్రమశిక్షణకు మారు పేరు మంచి విద్య మంచి వసతులు కల్పిస్తున్నారు మీరు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మేము అడిగిన వెంటనే పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ డొనేట్ చేసిన జయన్నకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు జయన్న ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజునాథ్, అధ్యాపకులు మారుతి, పవన్, సురేష్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**వజ్రకరూర్ మండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్యామలాదేవి తెలిపారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి దరఖాస్తు వివరాలను మంగళవారం విలేకరులకు వెల్లడించారు. ఆరో తరగతిలో చేరే విద్యార్థులు అధికారిక వెబ్సైట్ లో ఆన్లైన్లో 2025 ఫిబ్రవరి 24వ తేదీ నుంచి 2025 మార్చి 31 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసి, బీసీ వర్గాలు రూ.150లు, ఎస్సీ, ఎస్టి వారు రూ.75లు పరీక్ష రుసుము చెల్లించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్యామలాదేవి కోరారు.

## నాలుగు నెలలుగా రేషన్ తీసుకోని వారు మార్చి నెలలో తీసుకోకుంటే కార్డు రద్దు అవుతాయి

**తహశీల్దార్ ఫని కుమార్**



కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు గత నాలుగు నెలలుగా తీసుకోని లబ్ధిదారులు మార్చి నెలలో తప్పనిసరిగా తీసుకోవాలని, తీసుకోని యెడల రేషన్ కార్డులు రద్దు అవుతాయని తహసిల్దార్ ఫణికుమార్ లబ్ధిదారులకు సూచించారు. తహశీల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గత 6 నెలలు నుంచి కనేకల్ మండలం నందు రేషన్ కార్డు దారులు దాదాపు 10 శాతం పై వరకు నిత్యావసర సరుకులు తీసుకోవడం లేదు. దీనివలన కనేకల్ మండలం నందు రేషన్ సరఫరా 88 శాతం మించడం లేదు. ఇందువలన జిల్లా పౌర సరఫరా అధికారి, అనంతపురం వారు మరియు జిల్లా మేనేజర్ పౌర సరఫరా అనంతపురం వారి ఆదేశాలు మేరకు కనేకల్ మండలం నందు గత 4 నెలలుగా రేషన్ సరుకులు తీసుకోనటువంటి కార్డు దారుల వివరాలను డి ఆక్టివేట్ కొరకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపబడునని తెలిపారు. గత 4 నెలలుగా రేషన్ సరుకులు తీసుకోనటువంటి కార్డు దారులు మార్చి నెలలో తప్పకుండ సరుకులు తీసుకుని రేషన్ కార్డులు రద్దు కాకుండా చూసుకోవాలని తెలిపారు. మార్చి నెలలో కూడా నిత్యవసర సరుకులు తీసుకోని ఎడల తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## హంద్రీనీవా కాలువ నుండి రెండవసారి ముద్దులాపురం, ఇప్పేరు చెరువులకు నీరు విడుదల...

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల పరిధిలోని హంద్రీనీవా కాలువ ద్వారా ముద్దులాపురం, ఇప్పేరు చెరువులకు నీరును రెండవసారి విడుదల చేశారు , ముద్దుల పురం చెరువు నిండి మరువ కొమ్ము ద్వారా, ఇప్పేరు చెరువుకు నీరు వెళుతున్నాయి, ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ.. ఎండల కాలం సమీపిస్తుండడంతోబోరు బావులు నీరు తగ్గకుండా సాగు కు నీరు ఇబ్బందులు లేకుండా ఉంటాయని, ప్రజలకు త్రాగునీరు. , పశువులు కు త్రాగడానికి ఇబ్బందులు వుండవు అని ముద్దులాపురం ఇప్పేరు గ్రామ ల ప్రజలు తెలియజేశారు, ముందు చూపుతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతోనీరును విడుదల చేసిన సందర్భంగా వారికి రుణపడి ఉంటామని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## మామిడి పండ్లకు రక్షణ కవచం వాడండి... ఉద్యాన శాఖ సబ్సిడీ అందిస్తుంది

**ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం డివిజన్ లోని మామిడి తోటలలో ఉద్యాన అధికారి కృష్ణ తేజ పర్యటించారు. ఈ కార్యక్రమంలో రైతులకు మామిడిపండ్ల ఉత్పత్తిలో నాణ్యమైన అధిక దిగుబడులను ఇచ్చే "రక్షణ కవచం" (మామిడి ఫ్రూట్ కవర్స్) ను ఉద్యాన శాఖ వారు 50% రాయితీతో ఒక హెక్టారుకు రూ.10 వేలు చెప్పున రైతుకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మామిడి "ఫ్రూట్ కవర్స్ "వాడడం వలన మంగు, మచ్చలు, ఊజీ పురుగు, తామర పురుగు, తేనె మంచు పురుగు మొదలగు వాటిని నియంత్రించి నాణ్యమైన పండ్ల దిగబడికి తోడ్పడుతుంది అలాగే ఈ కవర్లు పిందె దశలో అనగా (నిమ్మకాయ, కోడిగుడ్డు) పరిమాణంలో ఉన్నప్పుడు,



పిందెలను సంచిలో పెట్టి 3 సెంటీమీటర్ల పైన తొడిమకు సంచికి ఉండే తీగను గాలి చొర పడకుండా కట్టాలి. ఇలా చేయడం వల్ల క్రిమి కీటకాల నుండి కాపాడడమే కాకుండా అధిక సూర్యరశ్మి మరియు వడగండ్ల వాన నుండి కాపాడును. ఇలా చేయడం వలన కాయ కుండే సహజ మంచి లక్షణాలు పెంచడమే కాకుండా తొడిమ దృఢంగా తయారై కాయ పరిమాణాన్ని పెంచుతూరంగును కూడా కోల్పోకుండా చేస్తుంది. తక్కువ కాలంలోనే పెరుగుదల సామర్థ్యాన్ని పెంచి అధిక దిగుబడులని ఇస్తుంది ఎక్కువ రోజులు పండు నిల్వ ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని కళ్యాణదుర్గం, బెలుగుప్ప బ్రహ్మసముద్రం, మామిడి రైతులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగాలను ఏలే జంగమ..

# మా ఆర్తిని తీర్చుమా..

ఉమ్మడి అనంత జిల్లాలో శివరాత్రి మహోత్సవానికి సిద్ధమైన శివాలయాలు...

రంగురంగుల విద్యుత్ దీపకాంతలతో శోభిల్లుతున్న దేవాలయాలు

ఆయా దేవాలయాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీలు.. దేవాదాయ శాఖ అధికారులు...

ప్రముఖ దేవాలయాల వద్ద పోలీసుల బందోబస్తు..

దేవాలయాల వద్ద అల్పాహారం అన్నదాన కార్యక్రమాలు..




ఉదయం నుండి గురువారం వేకువజాము వరకు తీర్థప్రసాదాలు వితరణ..

స్వచ్ఛంద సంస్థలు దాతల ఆధ్వర్యంలో మజ్జిగ, నిమ్మరసం పంపిణీ

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల ఏర్పాట్లు చేశాం.. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు

**అనంతపురం మేజర్ న్యూస్ (ప్రతినిధి) నెట్వర్క్**

హరహర మహాదేవ్.. శంభో శంకర నామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగుతున్నాయి. కోరిన కోరికలు తీర్చే భక్తుల కొంగుబంగారమైన బోళా శంకరుడి కృపనకు పాత్రులయ్యేందుకు భక్తజనులు అభిషేక ప్రియుడైన పరమేశ్వరుడికి విశేష అభిషేకాలు జరిపించేందుకు బారులు తీరుతున్నారు. జిల్లాలోని అన్ని శివాలయాల్లో బుధవారం వేకు జామున పవిత్ర జలాలతో అభిషేకాలు, సుగంధ పుష్పాలతో అలంకరణ తోపాటు గణపతి పూజ, రుద్రాభిషేకం ఇత్యాది పూజా కార్యక్రమాలను ఆయా ఆలయాల రిత్వికులు వేదమంత్ర చారణల నడుమ ఎంతో శాస్త్రుక్తంగా నిర్వహిస్తున్నారు. ఆయా దేవాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో శోబిల్లుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ కు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రముఖ దేవాలయాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆయా దేవాలయాల కమిటీలు, దేవాదాయ శాఖ అధికారులు, ముఖ్య కార్యనిర్వాహణాధికారులు తీర్థ ప్రసాద వితరణలతో పాటు అల్పాహారం, అన్న సమర్పణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో పలు దేవాలయాల వద్ద మజ్జిగ, నిమ్మరసం పంపిణీ చేపడుతున్నారు.




## ఒకే పానిపట్టంపై జోడు లింగాల సంగమ్మ, సంగమేశ్వరుడు.. కూడేరు..

ఒకే పానిపట్టంపై శివపార్వతులు లింగ రూపంలో కనిపించే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కూడేరు శ్రీ జోడు లింగాల సంగమ్మ సంగమేశ్వర స్వామి దేవాలయం. భక్తులకు బంగారంగా గత నాలుగు దశాబ్దాలుగా విరాజిల్లుతున్న ఇక్కడి సంగమేశ్వరుడిని ప్రార్థిస్తే సకల పాపాలు పోయి.. ఎన్నో శుభాలు జరుగుతాయని ప్రతీతి. వసంత రాయల పేరు మీద ముందు తరాల వారికి తమ వంశం పేరు ప్రఖ్యాతుల కోసం ఈ దేవాలయం నిర్మించినట్లు చరిత్ర. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలతో పాటు భక్తుల కోసం సకల ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు తెలిపారు.

## నమో గవి సిద్ధేశ్వర.. డి. హీరేహాళ్..

డి. హీరోహాల్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన గవి సిద్దేశ్వరుడి మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆయనకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ ఆలయంలో 108 శివ లింగాలతో పాటు గంగమ్మ కోనేరు తో పాటు గవి సిద్దేశ్వరుడు భక్తులకు దర్శనం ఇస్తాడు. ఆలయానికి మంగళవారము ఆదివారము ప్రత్యేకతగా చాటుతుంది. ఈ నేపథ్యంలో మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు.



## మనిషి ఆకారంలో ఉన్న ఏకైక దైవం..అమరాపురం



శివుడి శిరస్సుపై సూర్య, చంద్రులు కనిపించే ఏకైక ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రం అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన హేమావతి హేంజెరు శ్రీసిద్దేశ్వర ఆలయం.భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ హెంజేరు సిద్ధేశ్వరస్వామి వారి మహిమ వర్ణనానితం .ప్రతి ఏటా కార్తీక మాసం మహా శివరాత్రి పర్వదినం పురష్కరించుకుని స్వామి వారి బ్రహ్మోత్సవాలు, తిరునాళ్ళు అంగరంగా వైభవంగా జరుగుతాయి. దక్షిణ భారత దేశంలోనే ఎక్కడకూడా లేని విదంగా హేమావతి శైవ క్షేత్రంలో శివుడు ప్రత్యేకంగా మనిషి ఆకారంలో దర్శనమివ్వడం విశేషం.

## అసంపూర్తిగా వున్న పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మంటపము

పార్వతీ పరమేశ్వరులు కల్యాణ మంటపము అంసపూర్తిగానే వుంది. ఆలయ నిర్మాణ కర్త విరుపణ్ణ ఖజానా పైకము అనవసరముగా ఖర్చు పెట్టాడని, ఆలయ నిర్మాణానికి ప్రభువుల అనుమతి తీసుకోలేదని, విరుపణ్ణ మీద గిట్టని వారు కొందరు రాజుతో లేనిపోని నిందలు చెప్పినట్టు స్థానికుల ప్రతీతి. ఆ నిందలు విన్న రాయలవారు నిజమని నమ్మి ఆగ్రహించి విరుపణ్ణ కన్నులు తొలగించమని ఉత్తర్వులు చేసినారని. ఆ ఉత్తర్వులు విన్న విరుపణ్ణ నా కన్నులను నేనే తీసి నా స్వామికి అర్పించెదనని రెండు కళ్లు ఉడబెరికి గోడకు విసిరినట్టు, దీనివల్ల కల్యాణ మంటపము అంసపూర్తిగా వుందని చెబుతున్నారు.




## కోరిన కోరికలు తీర్చే బుగ్గ సంగమేశ్వరుడు..గుంతకల్ అర్బన్



కొంగుబంగారంగా పిలవబడే స్వామిని దర్శించుకుంటే పాపాలు తొలగుతాయని కోరిన కోరికలు నెరవేరుతాయని ఇక్కడి నమ్మకం. అదే గుంతకల్లు మండలంలోని బుగ్గ సంగాల గ్రామంలోని సంగమేశ్వర స్వామి ఆలయం. దక్షిణ కాశీగా పిలవబడిన ఈ ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబయింది. నేటి నుంచి స్వామివారికి ప్రత్యేకంగా పూజలు అర్చనలు కళ్యాణం ఎంతో వైభవంగా జరుగుతాయని స్వామి వారి రథోత్సవం కూడా కనులు విందుగా జరుగుతోందని ఆలయ ఈవో కృష్ణయ్య తెలిపారు.

## విరూపణ్ణ కులదైవం వీరభద్రస్వామి

లేపాక్షి ఆలయంను నిర్మించినది విరుపణ్ణ, వీరుణ్ణలు, వీరభద్రస్వామి వీరికి కులదైవం . గర్భగుడి పైకప్పులో సుమారు 24 అడగుల పొడువు. 14 అడుగుల వెడల్పుతో ధీరభద్రస్వామి వర్ణచిత్రమును చిత్రీకరించారు. ఈ వర్ణ చిత్రము భారత దేశంలోనే పెద్ద చిత్రముగా పేరుగాంచినది. ఒక ప్రక్క విరుపణ్ణ మరో ప్రక్క విరుపణ్ణ చార్యపుత్రులు.



## భక్తులను కాపాడే బసవేశ్వర స్వామి.. లేపాక్షి..

ప్రముఖ పర్యాటక కేంద్రం లేపాక్షి కి 15 కిలోమీటర్ల దూరంలో బసవన్నపల్లి గ్రామం ప్రశాంత వాతావరణంలో కొలువైన బసవేశ్వర స్వామి తన భక్తులను ఎల్లప్పుడూ కాపాడుతుంటాడని ప్రతితి. ఇటీవల నూతనంగా బసవేశ్వర స్వామికి ఆలయాన్ని నిర్మించి స్వామివారి ఎదురుగా శివగంగ స్థాపన చేశారు. రెండవ శ్రీశైలం గా ఈ దేవాలయాన్ని పిలుస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



## ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నంది విగ్రహం.. లేపాక్షి..


ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహానికి ఎదురుగా పర్లాంగా దూరములో ఒకే రాతిపై మలచబడిన నంది విగ్రహం వుంది. ఇంతటి అందమైన విగ్రహం భారత దేశంలో ఎక్కడా లేదని చెబుతుంటారు. 15 అడుగుల ఎత్తు. 27 అడుగుల పొడువుతో పైకి లేచి వస్తున్నట్టు కనబడతుంది. ఈ నంది శరీర భాగమంతా అలంకరించిన గుడ్డలు, గజ్జెలు, గంటలు, మువ్వలతో, వచ్చే యాత్రికులను ఆకర్షించే విధంగా వుండడం విశేషం. ఈ విగ్రహంను చూసిన అడవిబాపిరాజు లేపాక్షి బసవయ్యా లేచి రావయ్యా అన్నాడు.



## భక్తులతో కిక్కిరిస్తున్న అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం..

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం భక్తుల తాకడితో కిక్కిరిస్తోంది. ఆలయ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాకే రమేష్ బాబు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేశారు. బుధవారం వేకుజాము నుండి గురువారం ఉదయం వరకు విశేష అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ రుత్వికులు తెలిపారు.






## భక్తుల కొంగుబంగారం చంద్రమౌళీశ్వర స్వామి.. మడకశిర..

మడకశిర పట్టణంలో వెలసిన చంద్రమౌళీశ్వర స్వామి భక్తుల కొంగుబంగారంగా విరాజుల్లుతున్నాడు. స్థల పురాణం ప్రకారం మూడు వందల సంవత్సరాల చరిత్ర ఉంది. స్వామివారిని దర్శించుకునేందుకు మడకశిరతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి ఎంతోమంది భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు.

## స్వయంభు శీ గౌతమేశ్వర స్వామి.. గుత్తి..



గుత్తి పట్టణంలోని ఆర్ఎస్ రైల్వే స్టేషన్ కు ఈశాన్యభాగాన కొండగుట్ట మధ్యన ఒకే గుట్టపై ఉన్న ప్రాంగణంలో ఎనిమిది దేవాలయాలు ఉన్నాయి. గౌరీ గుట్ట లో ఒక బిల్వములో శివుడు స్వయంభుగా ఉద్భవించాడు. ప్రసిద్ధిగాంచిన గౌతమేశ్వర ఆలయం లో నిత్యం పూజలు జరుగుతుంటాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



## చిలమత్తూరు చెరువు కట్ట సుప్రసిద్ధ దేవాలయం.. చిలమత్తూరు..

శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు చెరువు కట్ట కింద దాదాపు 500 సంవత్సరాల క్రితం వెలిసిన సుప్రసిద్ధ ఈశ్వర దేవాలయం ఉంది. పురాతన దేవాలయాన్ని తొలగించి దేవాలయ జీర్ణోదారణకై కొత్తగా ఏర్పాటు చేసిన రాతి దేవాలయంలో శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## శివరాత్రి పర్వదినానికి సకల ఏర్పాట్లు చేశాం..

### దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు..



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖంగా అనంతపురం జిల్లాలోని 14 దేవాలయాలతో పాటు ఎండోమెంట్ పరిధిలోని అన్ని శైవ క్షేత్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు తెలిపారు. బుధవారం వేకువజాము నుండి గురువారం ఉదయం వరకు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, మంచినీటి వసతి, ప్రసాద వితరణ, శిగ్ర దర్శనం, మౌలిక సదుపాయాలు కల్పించమని ఆయా దేవాలయాల ఈ వోలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. భక్తులకు సకల ఏర్పాట్లు కల్పించామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ కు తెలిపారు.

## అటవీ ప్రాంతంలో వెలసిన పాలరాతి శివలింగం.. నల్లమాడ..

నల్లమడ మండలం వంకర కుంట మల్లమ్మ కొండ అడవి ప్రాంతంలో ఆ పరమేశ్వరుడు పాలరాతి శివలింగంగా కొలువైనాడు. శివరాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



# ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డులో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇది ఏం యంత్రాలు వివి ప్లాట్లు భద్రపరిచిన గోడలను, అక్కడ గల వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే తాను తనిఖీ చేయడం జరిగిందని, ఈవీఎం గోడౌన్ కు వేసిన భద్రతా శిల్లు, సీసీ కెమెరాల పనితీరు అగ్నిమాపక పరికరాలు మొదలైనవి సరిగా ఉన్నాయా, లేదా అన్న వాటిను కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం సెక్యూరిటీ లాక్ బుక్కును పరిశీలించి అందులో వారు సంతకం చేశారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ గార్డులతో మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏర్పాట్లను పరిశీలించి పరి సూచనలు చేయడం జరిగింది. ఈ తనిఖీ కార్యక్రమం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో నటరాజ్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

**-తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం అభివృద్ధి సంఘం కమిటీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని తొగటవీర క్షత్రియ కు చెందిన వేల్పుల నీలకంఠుడు కుమార్తె వేల్పుల జాహ్నవి ఎంబీబీఎస్ కర్నూలులో చదువును కొనసాగిస్తోంది. చదువుకు అవసరమైన ఆర్థిక సహాయం కొరకు శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం అభివృద్ధి సంఘం తరపున విద్యార్థి జాహ్నవి కు 80 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం కింద అందజేయడం జరిగిందని ఉపాధ్యక్షుడు బండారు ఆదినారాయణ, కార్యదర్శి పూజారి నారాయణ, అధ్యక్షులు మేకల అశ్వత్ నారాయణ, కోశాధికారి మధన లక్ష్మీ నరసింహులు, ఉపాధ్యక్షులు బండారు ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువును మరింత ప్రోత్సహించేందుకే ఈ నగదును సహాయం చేయడం జరిగిందని, చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్న ఉద్దేశంతోనే తాము ఈ సేవను చేయడం జరిగిందని తెలిపారు. మున్ముందు తొగటవీర క్షత్రియ



కులస్తులకు మరింత సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. అనంతరం జాహ్నవి తండ్రి వారి కుటుంబ సభ్యులు సంఘమునకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బంధనాథం ప్రకాష్, రత్నం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి కొరత రాకుండా నసనకోటలో ముందస్తు ఏర్పాట్లు



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునితమ్మ , టీడీపీ సీనియర్ నాయకుడు రామమూర్తి నాయుడు ఆదేశాలు మేరుకు నసనకోట గ్రామం లో నీటికొరత ఒక ప్రాంతానికి సమస్య వస్తుందని గుర్తించి ఎండాకాలం సమీపిస్తున్నందున ముందు జాగ్రత్తగా మంగళవారం బోరు వేయించడం జరిగింది అని టిడిపి నాయకులు పేర్కొన్నారు . బోరులో నీళ్లు పుష్కలంగా పడడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మరియు గ్రామ అధ్య క్షులు , నసనకోట ఆయకట్టు ప్రెసిడెంట్ తో పాటు టీడీపీ నాయ కులు మరియు కార్యకర్తలు పాల్గొని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది

## మాజీ జెడ్పిటిసికి పరామర్శ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల మాజి జెడ్పిటిసి రంగేపల్లి వెంకటరాముడుని మంగళవారం తేదేపా నాయకులు పరామర్శించారు. ఇటివలే కంటికి చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటరాముడిని సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి, జగదీష్, రంగన గోపాల్, గట్టు మహేంద్ర అక్కడికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరీ అమ్మవారి ఆశీశులు తన మీద ఉంటాయని, త్వరగ కోలుకుని ప్రజల సమస్యలు తీరుస్థారని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆపరేటర్లు, డీలర్ల సమావేశం

**- సిఎస్డిటి మోహన్ నాయక్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ఎంపీడీవో మీటింగ్ హాల్ కార్యాలయంలో డీలర్లు, ఆపరేటర్లు సమన్వయంతో పనిచేయాలని తెలియజేస్తూ ఈ సందర్భంగా ప్రతి డీలరు వారి పరిధిలో ఉండే కార్డు దారులు అందరితో ఈ కేవైసీ చేయించాలని సిఎస్డిటి మోహన్ నాయక్ తెలిపారు. ప్రతి డీలరు సరైన తూకాలతో కార్డు దారులకు నిత్యావసర సరుకులు ఎండీయూ ఆపరేటర్ల ద్వారానే పంపిణీ చేయించాలి. ప్రతి ఎండియు ఆపరేటర్ ఒక రోజుకి 150 కార్డులకు తక్కువ కాకుండా సక్రమంగా పంపిణీ చేయించాలి. ఎండియు ఆపరేటర్ తిరగని చోట అలాంటి వారికి జీతభత్యాలు నిలిపివేయబడుతాయి. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోబడుతాయన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న లారీ

**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని మంగళవారం పావగడ ప్రధాన రహదారిలో ఉన్న డివైడర్ ను కర్ణాటక రాష్ట్రం బళ్లారి నుండి



హిందూపురం కు లోడ్ తో వెళ్తున్న లారీ అదుపుతప్పి లారీ మొత్తం డివైడర్ పైకి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో లారీ మొత్తం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. ఇంకా .పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పేద కుటుంబానికి చేనేత ప్రముఖుడు చేయూత

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని నాగులబావి వీధికిచెందిన నిరుపేద కుటుంబానికి చేనేత ప్రముఖుడు, టీడీపీ నాయకుడు సంధారాఘవ చేయూతనందించారు. 15 రోజుల క్రితం సాకే శ్రీరాములు గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో శ్రీరాములు కుటుంబం తీవ్ర



దుర్భరపరిస్థితిలో ఉన్న విషయాన్ని తారక్ ట్రస్టు గమనించి సంధారాఘవ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి రూ.7వేలు నగదు, నిత్యావసర సరుకులను ఏర్పాటుచేశారు. దీంతో తారక్ ట్రస్టు సభ్యులు వీటిని సాకేశ్రీరాములు బార్యకల్యాణి, కుటుంబసభ్యులకు మంగళవారం అందజేశారు. దీంతో మృతుని కుటుంబసభ్యులు సంధారాఘవకు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలియజేశారు.

## కరోనా అడిషనల్ వర్కర్స్‌కు రూ.15వేలు వేతనం ఇవ్వాలి

**ధర్మవరం మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలో కరోనా కాలంలో అడిషనల్ వర్కర్స్గింద తక్కువ వేతనంతో పనిచేస్తున్న పారిశుద్ధ్యకార్మికులకు రూ.15వేలు జీతాలు ఇవ్వానలి మున్సిపల్ కార్మికసంఘం నాయకులు కమిషనర్ ప్రమోద్ కుమార్ కు విన్నవించారు. ఈ మేరకు ఆ సంఘం



నాయకులు బాబు, ముకుంద, లక్ష్మీఓబులేశులు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్ తో కలిసి కరోనా కాలం నుంచి పనిచేస్తున్న కార్మికుల సమస్యలను కమిషనర్కు వినతిపత్రం రూపంలో అం దజేశారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి కచ్చితంగా అమలు చేసా బిమని హామీ ఇచ్చారు.

## బత్తలపల్లి విద్యార్థులు అబాకస్‌లో ప్రతిభ



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ఏరా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ ప్రతిభ పరీక్షలు బత్తలపల్లి విజ్ఞాన భారతి విద్యాలయానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఐదవ తరగతికి చెందిన విద్యార్థిని అశ్విత , మూడవ తరగతి విద్యార్థి సాత్విక్ రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. అంతేకాకుండా విజ్ఞానభర్తి విద్యాలయానికి చెందిన 28 మంది విద్యార్థులు అబాకస్ అచీవర్స్ అవార్డులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం విద్యార్థులను అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెంకటకృష్ణ, కరస్పాండెంట్ కవిత, హెడ్మాస్టర్ మాధవి, అబాకస్ టీచర్ హేమలత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామము పరిశుభ్రంగా ఉండేలా చేయడమే

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ముఖ్య లక్ష్యం

**-డివిజన్ పంచాయతీ అధికారి శివకుమారి**

**రామగిరి మేజర్ న్యూస్:** ప్రతి గ్రామము పరిశుభ్రంగా ఉండేలా చేయడమే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ముఖ్య లక్ష్యం అని డివిజన్ పంచాయతీ అధికారి శివకుమారి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పేరూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తను తడి మరియు పొడి విధానంలో ఎలా వేరు చేయాలి ,దాని నుండి విలువైన పోషకాలు కలిగిన సేంద్రియ ఎరువును ఏ విధంగా తయారు చేసుకోవచ్చు, వీటి ద్వారా భూసారం ఎలా పెంచవచ్చు అనే అంశాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో యు ఆర్ డి కమలాబాయి, పంచాయతీ సెక్రెటరీ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివామి అగ్నికి ఆహుతి..



గుడిబండ మేజర్ న్యూస్:మండల పరిధిలో గల మద్దన కుంట గ్రామానికి చెందిన కిష్టప్ప అను రైతు పొలంలో సుమారు రెండు లక్షల విలువచేసే గడ్డివాము మంగళవారం రోజు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు 40 నుండి 50 లోడ్ల గడ్డివాము పూర్తిగా అగ్నికి ఆహుతి అయినది అనంతరం ఆయన మాట్లాడుతూ పశువుల కోసం తెచ్చుకున్న మేత పూర్తిగా కాలిపోయిందని బాధిత రైతు కిష్టప్ప ఆవేదన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న గ్రామస్తులు బాధిత రైతు కిష్టప్పను పరామర్శించి కిష్టప్పకు ధైర్యం చెప్పి జరిగిన నష్టానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తెలియజేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల కేంద్రం లో ని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర సురక్ష వాహనం పై జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ వీడియో విడుదల చేసిన సురక్ష వాహనంపై విద్యారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గురుప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చైతన్య మంతులవుతూ తమ పరిసరాల్లో ఉండే అపరిచిత వ్యక్తుల చేతుల్లో మోసపోకూడదు అంటూ , సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ సురక్ష వాహనంలో విడుదచేసిన వీడియోలో జిల్లా ఎస్పీ జగదీష్ పలు జాగ్రత్తల పై సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ లు మల్లికార్జున, రంగారెడ్డి, పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్స్‌కు దుస్తులు పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ వర్కర్స్,కు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు యుగంధర్ (చింటూ) తలపుల భార్గవ్ ఆధ్వర్యంలో వర్కర్స్ కు మహాశివరాత్రి పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ చేతుల మీదుగా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, బిసి సెల్ నాయకులు దుర్గా నవీన్, ప్రవీణ్, షబ్బీర్, కిరణ్, లిఖిత్ పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణోత్సవం విజయవంతం చేయండి

### – బండారు లీలావతి,రవికుమార్



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధిలో వెలసిన అతి పురాతనమైన శ్రీ భవాని శంకర దేవాలయంలో ఈనెల 26వ తేదీన అనగా బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 8 గంటల నుండి 9:10 నిమిషాల వరకు కన్యాలాగ్న శుభ పుష్కరాంశం నందు శివపార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి మరియు బండారు రవికుమార్ లు తెలియజేశారు. శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవంనకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్య అతిధిగా పాల్గొంటారన్నారు.

## ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :కదిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గత వారం రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలకు కదిరి సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై శిక్షణ ఇవ్వగా.. మంగళవారం ఈ శిక్షణ కార్యక్రమం ముగిసింది. ముగింపు శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ తో పాటు ఎంఈఓ లు చెన్న కృష్ణ, ఓబుల్ రెడ్డి, సమగ్ర శిక్ష ణాధికారి అబ్దుల్ మాలిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల వికాస దశలు, అభివృద్ధి ఏ విధంగా చేపట్టాలన్న అంశాలపై, పిల్లల మేధా వికాసానికి వివిధ రకాల నృత్యాలు, చిన్నారులకు చదువుపై ఆసక్తి పెంచుకునేలా దృష్టి కేంద్రీకరించడం, అక్షర జ్ఞానాన్ని పొందే పద్ధతులను ఈ శిక్షణలో అంగన్వాడి కార్యకర్తలకు తెలియజేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శిక్షణ ముగింపు అనంతరం కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ల తో పాటు పట్టణ వ్యాప్తంగా ఉన్న వివిధ సెంటర్ల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## నెలసరి బడ్జెట్‌ను ప్లాన్ చేసుకొని పొదుపు చేయండి

### – ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఆర్డిటి స్కూల్ నందు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు పై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2016 నుంచి ప్రతి సంవత్సరం ఆర్థిక అక్షరాస్యత వార్షికోత్సవాన్ని ఫిబ్రవరి 24 నుంచి 22 వరకు నిర్వహిస్తుందని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత చైతన్యం పరచడమే వార్షికో త్సవ ముఖ్య ఉద్దేశం అని బ్యాంకు ఫీల్డ్ మేనేజర్ శ్రీకాంత్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ లక్ష్మన్న, బ్యాంకు బీసీ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు వచ్చే ఆదాయం, ఖర్చులను రాసు కొని ఖర్చు లు తగ్గించుకొని భవిష్యత్తు కోసం పొదుపు చేసుకోవాలని తెలియ జేశారు. పొదుపులు, ఖర్చులు, సంపాదన అలాంటి ముఖ్యమైన వాటిపై అవగాహన కల్పించారు. బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకోవాలని అలాగే బ్యాంకు ద్వారా పొందే క్షేమాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. అటల్ పెన్షన్ యోజన బీమా యోజన జీవనజ్యోతి భీమ యోజన జన ధన్ యోజన సుకన్య సమృద్ధి యోజన అలాంటి ముఖ్యమైన పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. బ్యాంకు వారు ఎప్పుడు ఫోన్ చేసి ఓటిపి సి వి నెంబ ర్ అడిగారని ఎవరికైనా పాస్వర్డ్ ఓటిపిలో పిన్ శ్రీదేవి ఎవరికి తెలుపు రాదని యాప్స్ డౌన్లోడ్ చేసుకునే ఫీడ్బ్యాంక్ చూసి డౌన్లోడ్ చేసుకోవాలని అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ మేనేజర్ విటల్ ప్రసాద్, గోరంట్ల కౌన్సిలర్ లక్ష్మన్న, హరి, శివ, ఏపీజీబీ బ్యాంక్ బీసీ శ్రీదేవి పాల్గొన్నారు.

## ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ముగిసినట్లు మండల విద్యాశాఖ అధికారులు కృష్ణా నాయక్, శ్రీనివాసులు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతమ్మ తెలిపారు. వారు మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం గాండ్లపెంట మండలం లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు స్థానిక ఉన్నత పాఠశాల యందు ఆరు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సెంటర్లలో పిల్లలకు వివిధ వికాస దశలు వారి యొక్క అభివృద్ధి ఏ విధంగా చేపట్టాలి అనే అంశం గురించి ఈ ఆరు రోజుల శిక్షణ ఇవ్వడం జరిగిందని, పిల్లలలో మేధా వికాసానికి సంబంధించినటువంటి వివిధ రకాలైనటు వంటి కృత్యాలు ఏ విధంగా చేయాలి, పిల్లలను చదువు వైపు ఏవిధంగా వారి దృష్టిని కేంద్రీకరించాలి వారు అక్షర జ్ఞానాన్ని పొందడానికి కావాల్సిన సహాయ సహకారాన్ని ఈ శిక్షణలో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా షబ్బీర్ భాష , శివ శంకర్ నాయుడు ,సునీల్, కరుణాకర్ పాల్గొ న్నారు. విద్యా అభివృద్ధి లో చేపట్టాల్సిన కృత్యాలను రోజువారీగా నిర్వహించడం జరిగింది. పిల్లవాడు అంగన్వాడి విద్య పూర్తి అయ్యే సమయానికి ఏ సామర్థ్యాలు సాధించవలెను కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయంతి పాల్గొని పునాది దశకు అభివృద్ధి చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధి కారి కృష్ణ నాయక్, విద్యాశా ధికారి-2 శ్రీనివాసులు , ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతమ్మ, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, విశ్వనాథ్ రెడ్డి, గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ప్రమాదం జరిగి.. ప్రాణం పోతే కానీ స్పందించరా?

### – అధికారుల తీరును తప్పుపడుతున్న మండల కేంద్ర వాసులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఆనుకొని ఓరువాయి రోడ్డు వైపు గల సైడ్ కాలువ పై భాగం పూర్తిగా దెబ్బతిని పెద్ద గుంత గా ఏర్పడింది. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా..తమకేమీ కనపడదు, వినపడదు అన్న రీతిలో వారి వ్యవహారం సాగుతోంది. ప్రతినిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ కూడలిలో అనేకసార్లు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లగేజీ వాహ నాలు కిందకు దిగబడి బయట వ్యక్తుల సాయంతో బయటకు తీసి ప్రస్తుత ప్రయత్న సాయలా ముందుకెళ్తున్నారు. ఉదయం సాయంత్రం విధులకు హాజరవుతున్న శాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం అటువైపు ప్రయాణిస్తున్న ఈ సమస్యను పరిష్కరించాలని ఆలోచన కూడా లేకపోవడం ఆశ్చర్యం కలుగుతుంది. గత రెండు నెలల కిందట ద్విచక్ర వాహనాలు గుంతలు దిగుబడి తీవ్ర గాయాలయ్యాయి. ఒక వృద్ధుడికి సైతం తలకు బలమైన గాయం కావడంతో ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితి. ఇలా ఎన్ని ప్రమాదాలు జరగాలి. కాస్త మరుమత్తు నిర్వహించేకి సంబంధిత అధికా రులకు సమయం లేదా? ఎవరితో ఏమవుతుందిలే అన్న నిర్లక్ష్య ధోరణినా? ప్రాణాలు పోతే కానీ సంబంధిత అధికారులు. పాలకులలో చలనం రాదా? అంటూ ప్రజలు వాపోతున్నారు. మా కష్టం ఎవరికి చెప్పుకోవాలి. సమస్య తీర్చేదీ ఎవరంటూ మండల ప్రజల ఆవేదన. ఇకనైనా పాలకులు, అధికారులలో చలనం వచ్చే సమస్య తీర్చే దిశగా అడుగు లు వేస్తారా. లేదా ఇలానే వ్యవహరిస్తారని అంశంపై వేచి చూడాలి.

## హెంజేరు సిద్ధేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



అమరాపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని హేమావతి గ్రామంలో ప్రసిద్ధి చెందిన హేంజెరు సిద్దేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మంగళవారం దర్శించుకున్నారు. తొలుతగా ఆయనకు ఆలయ కమిటీ అధికారులు, నాయకులు శాలువా కప్పి,పూలమాలవేసి సన్మానించారు. అనంతరం ఆలయానికి వెళ్లి ఆయన తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.. అనంతరం స్వామివారికి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులతో పార్టీ విషయాలపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో హేమావతి సర్పంచ్ తిప్పే స్వామి,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మంజునాథ్, హల్కూర్ సర్పంచ్ శివలింగప్ప, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, పార్టీ వక్కలిగా స్టేట్ డైరెక్టర్ గగన, చిక్కన్న , కేంకేరే శ్రీనివాస్ రెడ్డి, మాజీ జేసీస్ కన్వీనర్, ప్రసాద్ మాజీ సర్పంచ్ తిమ్మయ్య మాజీ డీలర్ అధ్యక్షులు శివారెడ్డి, సోమశేఖర్ స్వామి, నారాయణ, జెకె నరసింహ, మాజీ డీలర్ తిప్పయ్య, చిక్కన్న మాజీ డీలర్ సిద్ధప్ప,దేవరాజు, రంగస్వామి, డీలర్ సురేష్ హనుమంతరాయ, తదితరులు పాల్గొన్నారు.





## ప్రశాంతి నిలయంలో పూర్ణాహుతితో
# ముగిసిన అతిరుద్ర మహాయజ్ఞం

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో 12 రోజులుగా సాగుతున్న అతిరుద్ర మహా యజ్ఞం పూర్ణహుతితో ముగిసింది. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో ఈనెల 14న అతిరుద్ర మహా యజ్ఞం ప్రారంభమైంది. వందలాది మంది వేద పండితులు హెూమ గుండాల ద్వారా 12 రోజులపాటు శ్రీ సత్య సాయి మహా సమాధి ఎదుట యజ్ఞం నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలలో శివలింగానికి వివిధ రకాల పుష్పాలు, దినుసులు, పండ్లు తదితర వాటితో అభిషేకం నిర్వహిస్తూ వచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో కల నదుల నుంచి, సముద్రాల నుంచి కళాశాల ద్వారా తెచ్చిన నీటితో మంగళవారం ఉదయం అభిషేకం నిర్వహించారు. మంగళవారం ఉదయం పదకొండున్నర గంటలకు అతిరుద్ర మహా యజ్ఞం ముగింపు సందర్భంగా మహా పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ దంపతులు హెూమగుండంలోకి సుగంధ ద్రవ్యాలతో పాటు పట్టు వస్త్రాలను సమర్పించారు. వందలాదిమంది పండితులతో 12 రోజులపాటు జరిగిన అతిరుద్ర మహా యజ్ఞం తిలకించడానికి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టపర్తికి చేరుకున్నారు. మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు సత్యసాయి ట్రస్టు ప్రత్యేకంగా ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించింది. మంగళవారం అతిరుద్ర మహా యజ్ఞం ముగింపు సందర్భంగా జరిగిన పూర్ణాహుతి కార్యక్రమానికి పుట్టపర్తి పట్టణంతో పాటు సమీప ప్రాంతాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొని శుద్ధ జలాలను పండితుల ద్వారా తమపై చల్లించుకున్నారు. 12 రోజులపాటు ప్రశాంతి నిలయంలో జరిగిన అతిరుద్ర మహా యజ్ఞాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మంది భక్తులు వీక్షించినట్టు సత్యసాయి ట్రస్టు ఒక ప్రకటనలో తెలిపింది. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈ యజ్ఞం నిర్వహించినట్టు ట్రస్టు వర్గాలు తెలిపాయి. అతిరుద్ర మహా యజ్ఞం నిర్వహించిన పండితులను సత్య సాయి ట్రస్టు సభ్యులు పట్టు వస్త్రాలతో సన్మానించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి : కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వపరంగా చేయూత నివ్వాల్సిందిగా సూచించారు. నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు అమలు చేయాలన్నారు. అర్హులైన ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనారిటీ ఓసి మరియు మహిళలకు ప్రభుత్వ మార్గదర్శకాలు పై అవగాహన కల్పించి ఉత్పత్తి మరియు సేవారంగం పరిశ్రమల స్థాపనకు సంబంధించి వీలైనంతగా ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపన కొరకు (ఎం ఎస్




ఎం ఈ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన పొందే విధంగా వారిని చైతన్య పరచాలని సూచించారు. ప్రస్తుతం సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల పరిశ్రమల అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులు , ఆమోదం పొందిన దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. నిర్దిష్ట గడువు వరకు వేచి చూడకుండా సత్వరమే ప్రభుత్వ నిబంధన మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

పిఎంఈజీపి పథకం కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే బ్యాంకులకు పంపాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్న ఎంఎస్ఎం ఈ సర్వేలను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పీఎంఈజీపి ద్వారా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని, సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ చేయాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తుల స్థితిని తెలియజేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత సమయంలోపు మూసివేయాలని ఆదేశించారు. జిల్లాలో నానో పార్కులు అభివృద్ధి చేయడానికి నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు.

## వార్డుల అభివృద్ధే ధ్యేయం
### – మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధిలో 36 37వ వార్డులు ముద్దిరెడ్డి పల్లి నందు వార్డు పర్యటనలో భాగంగా రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని మునిసిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమీషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, డి.ఈ.ఈ. మోహన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, టిడిపి నాయకులు హరీష్, నాగేంద్ర, మాజీ వైస్ చైర్మన్ బండారు బాలాజీ, సచివాలయం సిబ్బంది , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు..
### – ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రజలందరికీ లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జాగరణ, శివ పార్వతుల కళ్యాణం, తదితర వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శైవ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. మహా శివరాత్రి ఉత్సవాలు జరిగే దేవాలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా... తాడిపత్రి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, జరుట్ల రామలింగేశ్వర స్వామి, కూడేరు సంగమేశ్వర స్వామి, కోనుప్పలపాడు కోన మళ్లేశ్వర స్వామి, కంబదూరు మళ్లేశ్వర స్వామి, పంపనూరు, కోటంక సుబ్రమణ్యేశ్వర దేవాలయాలు, అనంతపురం మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర స్వామి, తదితర దేవాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేయాలని ఎస్పీ ఆదేశించారు.

## ప్రజా పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు
### – కదిరి ఆర్డీవో ఎన్ఎస్ఎస్ శర్మ



కదిరి, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేయడం జరుగుతుందని, వాటి పంపిణీలో రేషన్ డీలర్లు ఎండియూ ఆపరేటర్లు అవినీతి అక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని కదిరి ఆర్టీవో ఎన్ఎస్ఎస్ శర్మ హెచ్చరించారు. మంగళవారం పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ కాబోతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ లో భాగంగా కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో గల కదిరి, తలుపుల మండలం నకు సంబంధించి రేషన్ షాపు డీలర్లకు, ఎండియు వాహన ఆపరేటర్లకు సమీక్షా సమావేశం ఆర్డిఓ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో సదరు మండలాలకు సంబంధించి తహాశీల్దార్ లు, సి ఎస్ డి టి, గోదాము ఇంచార్జ్ లు, మండలాల రేషన్ షాప్ డీలర్లు, ఎండి యు ఆపరేటర్లు పాల్గొన్నారు. ఆర్టీవో మాట్లాడుతూ ప్రస్తుత ప్రజా పంపిణీ వ్యవస్థ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పంపిణీ వ్యవస్థలో ప్రస్తుతం పంపిణీ చేస్తున్న వాహనాదారులు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ డి ఎం కె.సత్య నారాయణ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ వేడుకలను దిగ్విజయం చేస్తాం..
### – జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : మార్చి 14వ తేదీ పిఠాపురం వేదికగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర అధిష్టానం అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్తగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ ను నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామన్నారు.

# కుంభమేళా జలాలు కలపడంతో చిత్రావతి పవిత్రం

- హైకోర్టు న్యాయవాది అంజన రెడ్డి



**ధర్మవరం మేజర్ న్యూస్:** మహా కుంభమేళా జలాలు సంగమేశ్వరం వద్ద చిత్రావతి లో కలపడం వాటి పవిత్రత మరింత సంతరించుకుందని హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పేర్కొన్నారు. బత్తలపల్లి మండలంలోని సంగమేశ్వరం వద్ద చిత్రావతి నదిలో మంగళవారం మహా కుంభమేళా త్రివేణి సంగమం నుండి తెచ్చిన పవిత్ర జలాలను హైకోర్టు న్యాయవాది అంజన రెడ్డి ఆధ్వర్యంలో కలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ నగరంలో పవిత్ర గంగా, యమునా మరియు సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో 144 సంవత్సరాలకు ఒకసారి మహా కుంభమేళా నిర్వహించడం జరుగుతుంది. క్షీరసాగర మదన సమయంలో ఒక చుక్క అమృతం పడిన సమయంలో కుంభమేళా నిర్వహించడం పురాతన కాలం నుండి ఆనవాయితీగా వస్తున్నది అన్నారు. మహా కుంభమేళాలో పాల్గొని పవిత్ర త్రివేణి సంఘంలో స్థానం చేయడం జన్మజన్మల పుణ్యంగా హైందవ సమాజం భావిస్తుందన్నారు. మహా కుంభమేళాలో ఇప్పటికే దాదాపు 60 కోట్లమంది ప్రపంచ నలుమూలల నుండి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించిన్నట్లు తెలిపారు. మహా కుంభమేళా బుధవారం జరిగే మహాశివరాత్రితో ముగియనున్నదన్నారు. మహాశివరాత్రి సందర్భంగా సంఘమేశ్వరం పుణ్యక్షేత్రానికి పెద్ద ఎత్తున వచ్చే భక్తులు చిత్రావతి నదిలో స్నానమాచరించి శివునికి పూజలు చేస్తే మహాకుంభమేళాలో పుణ్య స్నానం ఆచరించిన ఫలితం దక్కేలా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం నుండి తెచ్చిన పుణ్య జలాలను సంగమేశ్వరం వద్ద చిత్రావతి నందిలో కలపడం జరిగిందన్నారు. వేద పండితులు మునిపల్లి జనాదర్ధన్ స్వామి, యస్వంత్ కుమార్, అశోక్ కుమార్ త్రివేణి సంగమం నీళ్లు కలిపిన చిత్రావతి నదిలో స్నానమాచరించిన మహా కుంభమేళాలో స్నానం చేసిన ఫలితం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మంజుల సురేష్, తెలుగుదేశం నాయకులు అక్కిం నరసింహులు, బెస్త శ్రీరాములు, తిప్పేపల్లికి చెందిన దాడితోట వెంకటేష్, సాకే లక్ష్మీనారాయణ, గుంటకల నాగభూషణ, గొట్లూరు ఆదిశేఖర్ రెడ్డి, సుధాకర్, గుంటి కృష్ణమూర్తి, నారాయణస్వామి, నల్లప్పలతో పాటు తిప్పేపల్లి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్యూచర్ మేకర్స్ ఫెయిర్ కార్యక్రమం



- పాఠశాల కరెస్పాండెంట్స్ రిన్సీ సిస్టర్
-హెడ్మాస్టర్ సుజాత సిస్టర్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని సిద్దయ్య గుట్ట వద్దగల జీవన జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో ఫ్యూచర్ మేకర్ ఫెయిర్ అను కార్యక్రమం విజయవంతం కావడం జరిగిందని పాఠశాల కరెస్పాండెంట్ రిన్సీ సిస్టర్, హెడ్మాస్టర్ సుజాత సిస్టర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు నైపుణ్యం తో పాటు గణితము, సామాన్య శాస్త్రములకు సంబంధించినటువంటి విషయాలు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. విద్యార్థులు రకరకాల అయినటువంటి ప్రాజెక్టు మోడల్స్ తో ప్రదర్శన అందర్నీ ఆకట్టుకోవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. దాదాపుగా 500 మంది విద్యార్థులకు పైగా పాల్గొని, 240కు పైగా సైన్స్ మ్యాథమెటిక్స్ ప్రాజెక్ట్ మోడల్స్ ను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్ట్ మోడల్స్ ను పరిశీలించి ప్రతిభ కనపరిచిన గెలిచిన వారికి పాఠశాల హెడ్మాస్టర్ అండ్ కరెస్పాండెంట్ వారు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు స్థలాలు ఇవ్వాలి

-సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణం లో మారుతీ నగర్, రాజేంద్ర నగర్ లో గల పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి ఇంటి కి వెళ్లి ఇల్లు లేని పేద వారిని గుర్తించి వారితో దరఖాస్తులను రాయడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఇచ్చిన ఒకటిన్నర సెంట్లు గాను మూడు సెంట్లుగా, పట్టణాల్లో 1 సెంటు గాను రెండు సెంట్లుగా చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు పూర్తి చేసి మార్చి 3వ తేదీన పుట్టపర్తి కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఇల్లు లేని నిరుపేదలు నివేశ స్థలాల కోసం దరఖాస్తులు తీసుకొని జిల్లాకలెక్టర్ ఆఫీస్ కి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, గుర్రం వెంకటస్వామి, మహిళా సమాఖ్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, పట్టణ నాయకులు జింక కేశవ దితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ డే..

-రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా,
ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు నాగరత్నమ్మ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాంస్కృతిక మండలి లో రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ కమిటీతోపాటు మాజీ క్లబ్ మెంబర్స్ అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రోటరీ డే యొక్క విశిష్టతను, ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా, ఇన్నర్ బిల్ క్లబ్ అధ్యక్షురాలు నాగరత్నమ్మ, సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రోటరీ డేను జరుపుకోవడం మనందరికీ సంతోషదాయకమని తెలిపారు. అనంతరం రోటరీ డే యొక్క ప్రాధాన్యతను వారు తెలియజేస్తూ, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా పేద ప్రజలకు, సమాజానికి మరిన్ని సేవలను అందించాలని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నాట్య ప్రదర్శన, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత రోటరీ డే సందర్భంగా కేకును కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ నరసింహులు, సోలిగాల వెంకటేశులు, కొండయ్య, ఇన్నర్ ఫీల్ క్లబ్బు మాజీ అధ్యక్షులు సంకారపు జయ శ్రీ తో పాటు 50 మంది రోటరీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి బడ్జెట్లో 30శాతం నిధులుకేటాయించాలి




**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యారంగానికి బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని పీఎస్ యూ జాతీయ కార్యదర్శి మహమ్మద్ పీవుల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం సర్కిల్ నుంచి ఎన్జీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహాసభలో ఆయన మాట్లాడారు...కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తీగా నాశనం చేశాయన్నారు. విద్యాసంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న ఇంతవరకు విద్యార్థులకు అందాల్సిన తల్లికి వందనం స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పూర్తీ స్థారు లో అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యావిదానం వల్ల ప్రభుత్వ విద్యపూర్తిగా సర్వనాశనం అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ ఏమూలలకు సరిపోదన్నారు.వెనుకబడి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకీరాములు, పీఎస్ యూ రాష్ట్రఅధ్యక్షులు మంజుల నరేంద్ర,ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పీఎస్యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, నాయకులు చంద్రనరసింహ, నందకిశోర్, సురేశ్, బాస్కర్, అయ్యన్న, చైతన్య, కేశవ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఇన్చార్జి హరీష్ బాబు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ వద్ద మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన పసులూరి వినోద్ కుమార్ అనే యువకుడి కుటుంబాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ కుమార్ పరామర్శించారు. రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న హరీష్ కుమార్ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన వెంటనే, ఆయన పోలీసులు అధికారులకు సమాచారాన్ని అందించి, మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్సును ఏర్పాటు చేశారు. ఆసుపత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి పోస్టమార్టం పూర్తి చేయించి, మృతదేహాన్ని వినోద్ కుమార్ యొక్క తల్లిదండ్రులకు అప్పగించారు. హరీష్ బాబు ఈ ప్రమాదంలో మృతిచెందిన యువకుని కుటుంబాన్ని పరామర్శించి, బాధితులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "మీరు ఎదుర్కొంటున్న ఈ కష్టమైన సమయంలో మేము మీకు అండగా నిలబడి, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు . ఈ విషాద ఘటనపై హరీష్ బాబు సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ఘనంగా అవతార్ మెహర్ బాబా జన్మదిన మహోత్సవం

-మెహర్ బాబా సెంటర్ కార్యదర్శి పెనుజూరు రమేష్ సుజాత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని గిర్రాజు కాలనీ ( పెనుజూరు కాలనీ) లో గల అవతార్ మెహర్ బాబా ధర్మవరం సెంటర్ నందు కార్యదర్శి పెనుజుర్ రమేష్ సుజాత, ప్రేమిక సహవాస ప్రజలు, కమిటీ సభ్యులు, పట్టణ, ప్రజలు, గ్రామీణ ప్రజలు ఆధ్వర్యంలో అవతార్ మెహర్ బాబా 131 జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రార్థన, జయంతి వేడుకల సందర్భంగా కేక్ కటింగ్, సప్తవర్ణ పతాకమును ఎగురవేయుట, సప్తవర్ణ పతాక విశిష్టతను తెలియజేయుట, మ్యూజికల్ చైర్స్, విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేయుట, భజనలు, మెహర్ బాబా క్విజ్జులు, స్లిప్స్ ప్రోగ్రాములు, సత్య ప్రేమ సందేశాలు, సంకీర్తన ప్రవచనాలు, అవతారుడు మెహర్ బాబా అందించిన సత్య ప్రేమ సందేశాలను వినిపించడం జరిగిందని తెలిపారు. తదుపరి రక్తదాన శిబిరం కూడా నిర్వహించడం జరిగిందని, దాదాపు 50 మందికి పైగా రక్తదాతలు రక్తాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మందికి పైగా ప్రజలతో పాటు సెంటర్ కార్యకర్తలు, ధర్మవరం సెంటర్ సేవకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించిన

# పరిటాల, అమిలినేని కుటుంబ సభ్యులు



**అనంతపురం,మేజర్ న్యూస్** :కళ్యాణదుర్గం నియోజకవర్గం, కంబదూరు మండల కేంద్రంలో కొలువైఉన్న పురాతన మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి కుటుంబ సభ్యులతో కలసి హాజరైన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గారు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఈ సందర్భంగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కుటుంబ సభ్యులు, పరిటాల సునీతమ్మ కుటుంబ సభ్యులు శివపార్వతులకు పట్టువస్త్రాలు సమర్పించడంతో పాటు, పరిటాల జ్ఞాన పార్వతీదేవి కి వడిబియ్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది..



## ఐ సి ఎస్ ఐ

# పరీక్షల్లో విద్యార్థి ప్రతిభ

**-ఆల్ ఇండియా స్థాయిలో 2వ ర్యాంకు**

**-విద్యార్థికి అభినందనల వెల్లువ**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ఇటీవల నిర్వహించిన ఐసిఎస్ఐ(ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా) పరీక్షల్లో ధర్మారానికి చెందిన నితిన్ తేజ ఆల్ ఇండియా స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి తన సత్తాను సాధించాడు. ధర్మవరం పట్టణం మారుతి నగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు సత్యనారాయణ, భవానీల కుమారుడు నితిన్ తేజ ఈ ఘనతను సాధించాడు. గత ఏడాది చివరిలో పరీక్షలు నిర్వహించగా మంగళవారం ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాలు నితిన్ తేజ ఆల్ ఇండియా స్థాయిలో రెండో ర్యాంకు సాధించడం పట్ల ధర్మవరం పట్టణానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. తమ కుమారుడు ఆల్ ఇండియా స్థాయిలో 2 వ ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా నితిన్ సాయి తన నుంచి తరగతిలో మంచి మార్కులు సాధించేవారు అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. 10 వ తరగతి ఇంటర్ విద్యను పుట్టపర్తి లోని ఈశ్వరమ్మ పాఠ శాలలో చదివాడు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి నితిన్ తేజ రావాలని పలువురు అభినందనలతో ముంచెత్తారు.

### విద్యార్థులను వేధిస్తున్న

# విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సురేష్**

**-ఆర్ఐఓకు వినతి పత్రం అందజేత**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఫీజుల పేరుతో ఇంటర్ హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ఐఓను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బీసీ సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెల నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల ఫీజులు పెండిరగ్ ఉంటే హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజు కడితేనే ఇస్తామని విద్యార్థులను భయపెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాల్ టికెట్లు నెట్‌లో ఏర్పాటు చేశారని, డైరెక్టుగా తీసుకొని ఎగ్జామ్ హాల్‌లో రాయొచ్చని తెలియచేస్తున్నప్పటికీ.. కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు ప్రిన్సిపాల్ సంతకం ఉంటేనే ఎగ్జామ్ హాల్లోకి వదులుతారని, లేకపోతే వదలరంటూ.. కచ్చితంగా హాల్ టికెట్లు ప్రిన్సిపల్ సంతకం చేయించుకుని పరీక్షా కేంద్రానికి వెళ్లాలని విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. నారాయణ, శ్రీచైతన్య, ఎస్సార్.. ఇతర కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. తక్షణమే కళాశాల మేనేజ్మెంట్‌తో మాట్లాడి విద్యార్థులను పరీక్షల సమయంలో ఇబ్బందులకు గురి చేయకుండా హాల్ టికెట్లు ఇచ్చేవిధంగా చూడాలని ఆర్ఐఓను కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య నాయకులు రమేష్ , విష్ణు, లోహిత్, శివ, ధర్మ, గణేష్, నూర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణంకు విరాళం వితరణ చేశారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, వాల్మీకి యూత్ హరీష్ కుమార్ లతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులకు రూ.5100లు అందజేశారు. గుమ్మగట్ట మండలం ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు మరో నలుగురు సభ్యులతో కలిసి వాల్మీకి సంఘం అధ్యక్షులను ఆయన స్వగృహంలో కలుసుకొని ఆలయ నిర్మాణం విషయం ఆయనకు వివరించి మీ వంతు సహాయం అందించాలని అందుకు ఆయన సమ్మతించి విరాళం అందించారు. ఈ సందర్భంగా విరాళ అందుకున్న కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుల మత రాజకీయాలకు అతీతంగా అడిగిన తక్షణం స్పందించి మీ వంతు సహాయ సహకారాలు అందించినందుకు తమకు ఆనందంగా ఉందని వారు ఆయనకు అభినందనలు తెలిపారు.

## సెయింట్ ఎగెస్టీయన్ పాఠశాలలో సరస్వతి పూజ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం సెయింట్ ఎగెస్టీయన్ పాఠశాలలో మంగళవారం 10వ తరగతి 9వ తరగతి విద్యార్థినిలకు సరస్వతి పూజ, ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పదో తరగతి పరీక్షల రాస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. పబ్లిక్ పరీక్షల్లో బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## సారా రహిత గ్రామాలుగా 2.0 కార్యక్రమం




**తాడిపత్రి మేజర్ న్యూస్:**సారా రహిత గ్రామాలుగా మార్చేందుకు తాడిపత్రి ఎక్సైంజ్ పోలీసులు మంగళవారం 2.0 అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గదరగుంటపల్లి గ్రామంలో నాటు సారా రహిత గ్రామాలుగా మార్చుడానికి మద్యం తాగడం వల్ల కలిగే దుష్ఫలితాలు, ఐడి మద్యం తయారీ, సారా రవాణా, విక్రయాలకు విధించే శిక్షలు పై ప్రజలకు అవగాహన కల్పించినట్లుసీఐ గడ్డం నాయుడు తెలిపారు.



## ఘనంగా అజిజియా ఉర్దూ హైస్కూల్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధి లో 5వ వార్డు నందు ఉన్న అజీజియా ఉర్దూ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగనాయకులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ విద్యార్థినీ విద్యార్థుల ను ఉద్దేశించి చక్కటి మార్గదర్శనం చేసి వారిని ఆశీర్వదించారు. అనంతరం చైర్మన్ రమేష్ కుమార్ ఘనంగా సత్కరించిన పాఠశాల సిబ్బంది,

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, 29వ వార్డు ఇంచార్జ్ అజ్మతుల్ల, పాఠశాల కమిటీ ఛైర్మెన్ నూరుల్లా ఖాన్, భోధన, బోధనేతర ఉపాద్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడా సుబ్బిరెడ్డి మృతి రైతు ఉద్యమానికి తీరని లోటు

### - సంతాప సభలో సిపిఎం నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బడా సుబ్బిరెడ్డి మృతి రైతు ఉద్యమానికి తీరనిలోటు సిపిఎం నాయకులు పేర్కొన్నారు.రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బడా సుబ్బిరెడ్డి సంతాప సభ రైతు సంఘం జిల్లా కార్యాలయం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ కామ్రేడ్ సుబ్బిరెడ్డి గత 25 సంవత్సరాలుగా కదిరి ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న కరువు, వలసలు, సాగునీరు, పంటల నష్టపరిహారం పట్టు రైతుల సమస్యలువంటి అనేక సమస్యలపై నిస్వార్థంగా, అవిశ్రాంతంగా కృషి చేశారు. కామ్రేడ్ సుబ్బిరెడ్డి సేవలు, ఆయన నిర్వహించిన ఉద్యమాలు వ్యక్తిగతంగా సుబ్బిరెడ్డిని రైతులకు, ప్రజలకు ఎంతో దగ్గర చేశాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, ప్రస్తుత సత్యసాయి జిల్లాలో రైతు సంఘాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లే కృషి కామ్రేడ్ సుబ్బిరెడ్డి చేశారు. పాల రైతుల ఉద్యమం సందర్భంగా రైతు ఉద్యమంలోకి వచ్చిన సుబ్బిరెడ్డి సిపిఎమ్ పార్టీ పట్ల అక్షర్షితులు అయి సిపిఎమ్ కదిరి డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి అనంతపురం జిల్లా, సత్యసాయి జిల్లాలలో జిల్లా కమిటీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా పనిచేశారు. కామ్రేడ్ సుబ్బిరెడ్డి అకాల మరణం ఉమ్మడి జిల్లాలోని కాదు రాష్ట్రంలోనూ రైతు ఉద్యమానికి తీరని లోటు. 2022వ సంవత్సరంలో అనంతపురంలో రైతు సంఘం రాష్ట్ర మహాసభల నిర్వహణలోను, కరువు నివారణ కొరకు రైతులు సాగించిన సాగునీటి ప్రాజెక్టుల పోరాటంలోను చురుకైన పాత్ర పోషించారన్నారు. కామ్రేడ్ సుబ్బిరెడ్డి మరణం రైతు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి సిఐటియు నాయకులు టి.రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, ఎన్ మధుసూదన్ నాయుడు, విరుపాక్షి, రాజారాం రెడ్డి, బిహెచ్ రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు పోతులయ్య, ఈరప్ప, నారాయణరెడ్డి, వలీ, సంజీవ రెడ్డి, శ్రీనివాసులు, వెంకట నాయుడు, కొండారెడ్డి, దేవేందర రెడ్డి, పుష్పరాజు, సువర్ణమ్మ , చిదంబరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అంబేద్కర్ కాలనీపై వివక్ష చూపకండి

### - కెవిపిఎస్ నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య , జిల్లా కార్యదర్శి ఎం వి రమణ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ నందు నీళ్లు వదలడం లేదు 20 రోజులకు ఒకసారి ఉప్పు నీటిని వదులుతున్నారు. మంచినీళ్లు వదలడం లేదు కాలనీలో వి వక్ష చూపుతున్నటువంటి మున్సిపల్ అధికారులు తమ పద్ధతులు మార్చుకొని రెండు రోజులకొకసారి మంచినీటిని వదలాలని అదేవిధంగా కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీలో రోడ్లు శు భ్రపరచాలని లేనిపక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిస్తూ ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ అంబేద్కర్ కాలనీ నాయకులు విమలమ్మ, రమణమ్మ, పార్వతమ్మ ,లక్ష్మీదేవమ్మా, అనిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోని ప్రతీ ఇంటికి వెళ్లి సిములేటర్ యాప్ ద్వారా

## సైబర్ నేరాలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్ - అనంతపురం జెఎన్టీయు ఆడిటోరియంలో మంగళవారం సైబర్ సురక్ష కార్యక్రమంలో భాగంగా సైబర్ మోసాలపై మహిళా పోలీసులకు వర్క్ షాప్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు సిములేటర్ యాప్ ద్వారా సైబర్ నేరాలు- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. రానున్న రెండు నెలలో అన్ని ఇళ్లను కవర్ చేస్తూ సైబర్ అవేర్నెస్ తేవాలన్నారు. మంగళవారం స్థానిక జెఎన్టీయు ఆడిటోరియంలో సైబర్ సురక్ష కార్యక్రమంలో భాగంగా సైబర్ మోసాల అవేర్నెస్ పై మహిళా పోలీసులకు వర్క్ షాప్ నిర్వహించారు. ముందుగా... మహిళా పోలీసులకు సైబర్ నేరాలైన డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ UPI ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... APK/ లింక్ / మెసేజీ ఫ్రాడ్... AEPS ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై అవగాహన చేశారు. జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న సైబర్ నేరాలతో ప్రజలు మోసపోయిన ఘటనలను మరియు అవగాహన కల్గిఉన్న ప్రజలు బాధితులుగా మిగలకుండా ధైర్యంగా ఎదుర్కొని ఎలా సేఫ్ అయ్యారో ఉదహరించారు.

ఈ కింది జాగ్రత్తలు పాటించి సైబర్ నేరాలను నిరోధించేలా అప్రమత్తం చేయండి :

మహిళలు/యువతులు ఆన్లైన్ స్నేహల పట్ల జాగ్రత్తగా ఉండండి. సైబర్ నేరస్థులు మీతో స్నేహం చేయడానికి తరచుగా నకిలీ ప్రొఫైల్లను సృష్టిస్తారు. ఫేస్బుక్ స్నేహితుడిని విశ్వసించవద్దు. అసలు అనుమానం రాకుండా వచ్చిన కాల్స్‌కి, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వకుండా ఉండటం మంచిది.మీ వ్యక్తిగత వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. ఒకే ఒక్క క్లిక్ మీ డేటాను అపహరించగలదు. ఇ-మెయిల్, ఎస్ఎంఎస్, సోషల్ మీడియాలో వచ్చిన అనుమానాస్పద లింక్స్‌ను క్లిక్ చేయకండి. మీపర్సనల్ డేటాను దొంగాలిస్తారు.మీ



పాస్‌వర్డ్ లు భద్రంగా ఉంచుకోండి. వాటిని ఎవరితోనూ పంచుకోవద్దు. ఎప్పటికప్పుడు మీ పాస్‌వర్డ్‌లను మారుస్తూ ఉండండి. యువత పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లు, ఇంటర్నెట్/ మెసేజింగ్ ప్లాట్ ఫామ్ లు మొదలైన ఇతర ప్రకటనలకు ఆకర్శితులవుతుంటారు... అలా చేయకండి. అవి మోసాలని గుర్తుంచుకోండి. ప్రకటనలు/ఎస్ ఎం ఎస్ ల ద్వారా సాధారణంగా ఒక లింక్ ఉంటుంది. ఇది నేరుగా టెలిగ్రామ్/వాట్సాప్ చాట్ లో చేరమని వారిని అడుగుతారు. స్పందించవద్దు...పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరిట విదేశీ నంబర్ల నుండి వచ్చే మోసపూరిత వాట్సప్ సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండండి. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ లిటోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, టెక్నాలజీస్ ఎం.డి మణికంఠ గౌతమ్, జిల్లాలోని మహిళా పోలీసులు, పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రాతిదూలం లాగుడు పోటీలు

పామిడి, మేజర్ న్యూస్ మండలంలోని పెన్నప్పగుడి వద్ద ఎర్రితాత పక్కీరప్ప ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రాతిదూలం లాగుడు పోటీలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. న్యూ కేటగిరి విభాగములో 10 కాండ్లు తలపడ్డాయి. వీటిలో అనంత పురం జిల్లా అక్కంపల్లె గ్రామం ఇంద్రారెడ్డికి చెందిన వృషభాలు 6058.8 అడుగులు రాతిదూలంను లాగి మొదటి బహుమతి రూ. 50వేలు కైవసం చేసుకున్నాయి. మెదటి బహుమతిని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, టీడీపీ మం డల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ రూ.50వేలు అందజేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన రాజశేఖర్రెడ్డి బ్రెదర్స్ ఎద్దులు 5900 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.35వేలు దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా మల్లెల మండలం డీ రంగాపురం గ్రామం రామకృష్ణారెడ్డి వృషభాలు 5800 అడుగులు లాగి మూడవ బహుమతి రూ.25వేలు సొంతం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా పీ రుద్రవరం ఎల్లా గౌడ్, డీ రంగాపురం రామచంద్రారెడ్డికి చెందిన ఎద్దులు 5577.9 అడుగులు లాగి నాల్గవ బహుమతి రూ. 15వేలు సాధించాయి. కర్నూలు జిల్లా బోగులు శేషయ్య, మల్లెల ఎస్ఎస్వీ ట్రేడర్స్ వృషభాలు 5200 అడుగులు లాగి ఐదవ బహు మతి రూ.10వేలు కైవసం చేసుకున్నాడు. అనంతపురం జిల్లా తిప్పరెడ్డి పల్లె దేవేం ద్రరెడ్డి, డీ రంగాపురం రామకృష్ణారెడ్డికి చెందిన ఎద్దులు 5152 అడుగులు లాగి ఆరవ బహుమతి రూ. 8వేలు



దక్కించుకున్నాయి. అనంతపురం జిల్లా లక్ష్మింపల్లి శివరెడ్డి వృషభాలు 4715.10 అడుగులు లాగి ఏడవ బహుమతి రూ. 6వేలు సొం తం చేసుకున్నాయి. అనంతపురం జిల్లా కల్లుమడి నికిల్కు చెందిన ఎద్దులు 4600 అడుగులు లాగి ఎనిమిదవ బహుమతి రూ. 5వేలు దక్కించుకున్నాయి. అనంత పురం జిల్లా చిన్న కోడయపల్లి రాజమోహన్, సీసంగుంతల రాజు వృషభాలు 4535.10అడుగులు లాగి తొమ్మిదవ బహుమతి రూ. 4వేలుతో సరిపెట్టుకున్నాయి. యాంకర్లుగా చిరంజీవి, రవిచంద్రారెడ్డి నిర్వహించారు. ఈ రాతిదూలం లాగుడు పోటీలను తిలకించేందుకు చుట్టు పక్కల గల రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ నిర్వహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఆరు పళ్ల విభాగము వృషబాల రాతిదూలం లాగుడు పోటీలు జరుగనున్నట్లు నిర్వ హకులు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన పీవీఎస్ విద్యార్థులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్కూల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆక్టివిటీస్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో మధ్య ప్రదేశ్ లో నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలలో ఖోఖో, కబడ్డి పోటీలకు స్థానిక పి వి ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ పివి నాయుడు తెలిపారు.అనంతపురం పిటిసి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఖోఖో క్రీడలో అండర్ 16, అండర్ 14 బాలుర



విభాగంలో టీవీఎస్ పాఠశాల విద్యార్థులు గెలు పొంది రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారని ఆయన తెలిపారు. అండర్ 16 కబాడీ విభాగంలో రన్నర్గా పాఠశాల జట్టు నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను మంగళవారం పాఠశాల ఆవరణలో చైర్మన్ పివి నాయుడు, ఏడి మనీషా, పిటి జ్యోతి యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి ఘనంగా సన్మానించారు.

# మార్చి 3న కలెక్టరేట్ వద్ద మహాధర్నా

## – శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : మార్చి 3న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి పేర్కొన్నారు. మంగళవారం గణేష్ కూడలిలోని సిపిఐ కార్యాలయంలో మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ మహా ధర్నాకు సిపిఐ సమితి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు జల్లి విల్సన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న నిరుపేదలకు ఇంటి పట్టాల మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడు అన్నారు. ప్రతిపక్షంలో చంద్రబాబు ఉన్నప్పుడు న్యాయమైన డిమాండని చెప్పిన చంద్రబాబు ఊసే ఎత్తడం లేదన్నారు. ఇంటి నిర్మాణాల కోసం బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. 2014- 19 మధ్యలో టిట్కో గృహాలను 90% చంద్రబాబు పూర్తి చేశాడని, జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత పూర్తిగా నిలిచిపోయాయని, డిపాజిట్లు చెల్లించిన లబ్ధిదారులు లబోదిబో ఇవ్వమంటున్నారన్నారు. గృహాలను వెంటనే మరమ్మత్తులు చేయించి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడు కలెక్టర్ కార్యాలయం చేరుకుని ధర్నాలో పాల్గొనాలన్నారు. మార్చి మూడో తేదీ జరిగే మహాధర్నాకు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వినోద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసిపి దళిత నాయకులు...



కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైయస్సార్సీపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆయన స్వగృహం నందు కలిసిమంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, కూడేరు మండల వ్యాప్తంగా వైయస్సార్సీపీ దళిత నాయకులు మండల అధ్యక్షులు అంతర గంగా నరసింహులు, ప్రధాన కార్యదర్శి మీనుగా ధనుంజయ, మురళి, రామచంద్ర, మండల కార్యవర్గ సభ్యులు కమ్మూరు కుంటప్ప గారి వన్నూరు స్వామి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాంధవుడు పేదల పెన్నిధి మా విశ్వన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని, దేవుని ప్రార్థిస్తూ రాబోయే రోజులలో వైయస్సార్సీపి అధికారంలోకి వస్తుందని, వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు...

# గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని పేదలకు ప్రభుత్వం కేటాయించాలి – సిపిఐ

హిందూపురం మేజర్ న్యూస్:– పట్టణంలోని రహమత్ పురం నందు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదలకు దరఖాస్తు పత్రాలను సిపిఐ నాయకులు అందించడం జరిగింది. ఈసందర్భంగా హిందూపురం సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యులు చౌలూరు రవికుమార్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇండ్ల నిర్మాణానికి కేటాయించాలని, అలాగే ఉపాధి హామీ కింద ఇండ్ల పునాదులు త్రవ్వటానికి అవకాశం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వానికి అర్జీల రూపంలో దరఖాస్తు పెడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై మార్చి మూడవ తేదీన సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో ఇండ్లు లేని పేదలు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాబీరా, జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష, మహిళా సంఘం నాయకురాలు సల్మా, రిహానా, ఫర్జానా, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.



# పరుష మానులలో జాతరకు సర్వం సిద్ధం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి మరుసటి రోజున మండల పరిధిలోని సంకేపల్లి సమీపానగల పరుష మానులలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే వీరనారాయణ స్వామి జాతర సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం పలు సౌకర్యాలు సిద్ధం చేయడం జరిగిం దని ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ తెలిపారు. తరతరాలుగా పరుసమానులలో శివరాత్రి మరుసటి రోజున ప్రత్యేక గద్దెపై కొలువయ్యే వీరనారాయణ స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండే కాక దూర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలి రావడం జరుగుతోందన్నారు. గతంలో భక్తులకు సరియైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందన్నారు వీర నారాయణ స్వామి పరుష ప్రాముఖ్యత, విశిష్టతలను, స్వామి వారి దర్శనానికి తరలి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకూడదని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు, సూచనల మేరకు వివిధ శాఖల సమన్వయంతో పలు వసతులు సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. గతంలో స్వామివారి దర్శ నానికి వచ్చే భక్తులు స్నాన పానాధుల కోసం తీవ్ర ఇబ్బంది లు పడేవారని , వారి ఇబ్బందులు తొలగించడానికి ప్రథమంగా శాశ్వత ప్రతిపాదికన సుమారు 10 స్నానపు గదులు మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శివ రాత్రి జాగారణకు వచ్చే భక్తులు సరి యైన విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడేవారని వాటిని తొలగిస్తూ వీధి దీపాలు, ఏర్పాటుచేసి రెండు రోజులపాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తాగునీటి సౌకర్యం, కోసం రెండు బోరులు నూతనంగా ఏర్పాటు చేసి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వామివారి మొ క్కులు తీర్చుకొనడా నికి పెద్ద ఎత్తున రైతులు ఎద్దుల బండ్లను అలంక రించుకొని స్వామి చుట్టూ ప్రదక్షిణలు చేయడం ఆనవాయి తీ..ఆ సందర్భంలో ఎడ్ల బండ్లు, ఎద్దులు ప్రమాదాలకు గురికావడంతో ప్రస్తుతం ఆటోలు, ట్రాక్టర్లు, మినీ వాహనాలు స్వామి చుట్టూ ప్రదక్షిణలు చేయడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించడం జరిగిందన్నారు. రాకపోకల కోసం మూడు వేరు వేరు దారులు, వాహనాల పార్కింగ్ కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. శాంతిభద్రతలకు విఘాతము కలగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకు మునుపు పరుసు జరిగే ప్రాంతంలో ఉన్న చెత్తా చెదారాన్ని, ముళ్ళ కంపలు ఎంపీపీ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా తొలగించారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి గోపాల్, నారాయణస్వామి, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, నాగభూషణం, రాజా, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం..



నల్లమాడ, మేజర్ న్యూస్ :నల్లమాడ మండలం లోని ఆశ్రమ పాఠశాల నందు జరుగుతున్న జ్ఞాన జ్యోతి 120 రోజు ల శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఆరు రోజుల శిక్షణ కార్య క్రమం మంగళవారం తో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్ల మాడ సర్పంచ్ భారతి, పలువురు అధికారులు హాజర య్యారు. వారు మాట్లాడుతూ ఆర్పీలు ఇచ్చిన శిక్షణ విధంగా అంగన్వాడీలో పిల్లలకు ఆట పాటల ద్వారా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సర్పంచ్ భారతి సభను ఉద్దేశించి మాట్లాడుతూ అంద రూ పిల్లల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతూ ఈ శిక్షణకు మా పాఠశాల ఎన్నుకున్నందుకు అభినందనలు తెలి పారు. అంగన్వాడీ కార్యకర్తలు మహాలక్ష్మి, రంగమ్మ, కమలమ్మ ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలు అంగన్వాడి పిల్లలకు అమలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. డిఆర్పిలో నరసింహులు, ఆదినారాయణ, శశి కుమార్ రెడ్డి, రామప్ప మాట్లాడుతూ శిక్షణకు హాజరైన అంగన్వాడీ కార్యకర్తలు చక్కగా సహకారం అందించి అంశాలు బాగా నేర్చుకొని విజయంగా శిక్షణ ముగించారని అభినందనలు తెలిపారు. ఈ సభను ఉద్దేశించి మండల అభివృద్ధి అధికారి ఆజాద్.మాట్లాడుతూ విద్యార్థులకు పునాది అభ్యసన బాగా జరగాలని దానికి అందరూ తోడ్పడాలని కోరారు. ఎంఈఓ సురేష్ బాబు చేతుల మీదుగా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకు ప్రశంస పత్రాలను ప్రధానం చేయడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, డి ఆర్పీలు నరసింహులు, ఆదినారాయణ, శశి కుమార్ రెడ్డి, రామప్ప, సిఆర్పిలు మదార్అలీ, హరి, ఎంఐఎస్ రఫీ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు నాయులు..

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని వైయస్సార్ సిపి నాయకులు ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి, కూడేరు స్థానిక ఎంపీటీసీ భర్త తోపుదుర్తి రామాంజనేయులు, కమ్మూరు సర్పంచ్ చిన్న రంగారెడ్డి, వెంకటరామిరెడ్డి, వైయస్సార్సీపి యూత్ నాయకులు మండల అధ్యక్షులు ఇప్పేరు కేశన్న, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డిపల్లి జితేంద్ర మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇప్పేరు గ్రామంలో పొలంపిలుస్తోంది

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం ఇప్పేరు గ్రామం లో జిల్లా వ్యవసాయ అధికారిఉమామహేశ్వరమ్మఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేసారు. అలాగే రైతూసేవా కేంద్రాల ద్వారా రైతులకు విశిష్ట సంఖ్య నమోదు,రబీ2024 -25లో వేసిన వేరుశెనగ, వరి పంటలలో సమగ్ర సస్యరక్షణ రబీ మరియు వేసవి 2024-25 వేరుశెనగ లోసమగ్రఎరువులయాజమాన్యం కంది సాగుచేసిన రైతుల నుండి పంట సేకరణ, ఉద్యాన శాఖద్వారా ఎస్సీ టమోటా పంట సాగు వేసిన రైతులకు ఆర్థిక సహాయం, ఈపీఎంఐపి ద్వారా అందుతున్న సూక్ష్మ సేద్య యూనిట్ల మంజరీ, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అమలవుతున్న పశువుల షెడ్ల గురించీ గ్రామ రైతులతో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు డీలర్ శివ, ఆంజనేయులు, భీమన్న, ఎర్రి స్వామి, నగేష్, ధాన్మిక, రమణ, సంగప్ప,మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఎంపీఈఓ, శ్రీలత గ్రామ అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు..



# పుణ్యప్రదం... జ్యోతిర్లింగ దర్శనం..

## - ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం వారిచే బుక్కపట్నంలో ఏర్పాటు














**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి హిందూ సోదరుడు మన భారతదేశంలో గల 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించడం మహాపుణ్యకారంగా భావిస్తారు ఈ ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శిస్తే చాలు తెలియక చేసిన తప్పులన్నీ క్షమించబడతాయని భక్తుల విశ్వాసం అందుకే కాబోలు ప్రతి హిందూ సోదరుడు ఈ జ్యోతిర్లింగాలను దర్శించేందుకు అమిత ఆసక్తి చూపుతారు హిందూ పురాణాల ప్రకారం ఈ జ్యోతిర్లింగాలను దర్శించిన వారికి పరమశివుడు వరాలను ప్రసాదిస్తాడని భక్తులు తెలుపుతారు అందుకే చిన్న పెద్ద వయసుతో తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించేందుకు వెళుతుంటారు ఈ జ్యోతిర్లింగాల దర్శనంతో తమ ఇంట సౌభాగ్యం వర్ధిల్లుతుందని తమ కుటుంబం పై పరమేశుని ఆశీస్సులు నిరంతరం ఉంటాయని భక్తులు విసిరిస్తారు అయితే ఈ ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించాలంటే వృద్ధులు వికలాంగులు కొంత శ్రమించాల్సి ఉంటుంది కాగా ఇటువంటి వారి కోసం బుక్కపట్నం మండల కేంద్రంలోని కోటవీధి శివాలయంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం వారిచే శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివాలయంలో 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించేందుకు మహా పుణ్య భాగ్యం కలిగించేందుకు భక్తులకు దర్శనార్థం బ్రహ్మపిత బ్రహ్మకుమారి ఈశ్వరి విద్యాలయ కుమారి కల్పన, జయరాం,గోపి ఆధ్వర్యంలో జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేయడం జరిగింది.



ఒకే చోట 12 జ్యోతిర్లింగాల దర్శనం

01సోమనాథ జ్యోతిర్లింగం.. గుజరాత్ లోని సౌరాష్ట్రంలో సోమనాథ జ్యోతిర్లింగం మొదటి జ్యోతిర్లింగంగా గుర్తించబడింది. ఇది శివుని ప్రధాన పూజా స్థలాలలో ఒకటి.

02మల్లికార్జున జ్యోతిర్లింగం.. శ్రీశైలం పర్వతంపై కృష్ణానది ఒడ్డున మల్లికార్జున జ్యోతిర్లింగం ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.

03మహాకాలేశ్వర జ్యోతిర్లింగం.. ఉజ్జయినిలో ఉన్న మహాకాలేశ్వర జ్యోతిర్లింగం దక్షిణాభిముఖంగా ఉన్న ఏకైక జ్యోతిర్లింగంగా ప్రసిద్ధి పొందింది. ఇది మధ్యప్రదేశ్ లో ఉంది.

04ఓంకారేశ్వర జ్యోతిర్లింగం.. ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నర్మదా నది ఒడ్డున ఇండోర్ సమీపంలోని మాల్వా ప్రాంతంలో ఉంది.

05 భీమాశంకర జ్యోతిర్లింగం.. మహారాష్ట్రలోని పూణే సమీపంలోని సహ్యాద్రి పర్వత శ్రేణులపై ఉన్న భీమాశంకర జ్యోతిర్లింగం కూడా ప్రధానంగా గుర్తించబడింది.

06కేదారనాథ జ్యోతిర్లింగం.. హిమాలయాల్లో కేదార్ పర్వతంపై ఉన్న కేదారనాథ జ్యోతిర్లింగం ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందింది. ఇది అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భావిస్తారు

07కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం.. ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం పవిత్ర కాశీలో ప్రసిద్ధి చెందినది. ఇది శివుని అతి ముఖ్యమైన పూజా స్థలాలలో ఒకటి




08.త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం.. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ఎంతో విశిష్టమైనది.

09వైద్యనాథ జ్యోతిర్లింగం.. జార?ండ్ లోని దేవఘర్లో ఉన్న వైద్యనాథ జ్యోతిర్లింగం మత విశ్వాసాల ప్రకారం చితాభూమి అని పిలువబడింది. ఇది ప్రధాన జ్యోతిర్లింగాలలో ఒకటి.నాగేశ్వర జ్యోతిర్లింగం..

10గుజరాత్ లో ద్వారకాపురి సమీపంలో ఉన్న నాగేశ్వర జ్యోతిర్లింగం శివుని ఇష్ట ప్రకారం ప్రసిద్ధి చెందింది.రామేశ్వర జ్యోతిర్లింగం..

11 తమిళనాడులోని రామనాథంలో ఉన్న రామేశ్వర జ్యోతిర్లింగం 11వ జ్యోతిర్లింగంగా గౌరవించబడింది.

12 ఘృష్టేశ్వర జ్యోతిర్లింగం.. మహారాష్ట్రలోని సంభాజీనగర్ లో దౌలతాబాద్ సమీపంలో ఉన్న ఘృష్టేశ్వర జ్యోతిర్లింగం శివుని 12వ జ్యోతిర్లింగం

కావున సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పరిధిలో కోటవీధులో వెలసిన శివాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్క హిందువుడు దర్శించుకుని పుణ్యభాగ్యం సంపాదించుకోగలరని నిర్వాహకులు తెలియజేశారు.

## జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల చేతిలో

# బాధితులుగా మిగలకూడదనేదే పోలీస్ ధ్యేయం

- సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన కోసం 2.5 కెరన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- గత 14 రోజుల నుండీ జిల్లాలో విస్తృతంగా సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు
- సైబర్ సేఫ్ అనంతపురం కోసం విన్నూత్నంగా సైబర్ సురక్ష (మన భద్రత - మన బాధ్యత) కార్యక్రమం
- డిజిటల్ వాహనాలు, టాం టాం ఆటోలు, ఆటోలకు స్టిక్కర్లు, హోర్డింగులు, కేబుల్ ప్రసారాలు ద్వారా అవగాహనలు
- ప్రజల్లో అవగాహన తేవడానికి వివిధ వర్గాల ప్రజల సహకారం తీసుకున్నాం... వారందరికీ కృతజ్ఞతలు
- ప్రజల కష్టార్జితం సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయడమే మా సంకల్పం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్








**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సైబర్ సేఫ్ అనంతపురం కోసం గత 14 రోజుల నుండీ "సైబర్ సురక్ష ( మన భద్రత- మన బాధ్యత)" కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. "సైబర్ సురక్ష ( మన భద్రత- మన బాధ్యత)" కార్యక్రమం ప్రారంభం రోజున... అనంతపురం జెఎన్టీయులో సైబర్ మోసాలపై వివిధ వర్గాల ప్రజల కోసం అవగాహన సదస్సు నిర్వహించాం. ఆసందర్భంగా 3 డిజిటల్ వాహనాలను రంగంలోకి దింపి సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వీడియోలు చూయిస్తూ విద్యార్థులు, ఉద్యోగులు... ఇలా అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తెచ్చాం. అదేవిధంగా... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో టాంటాం ఆటోలను తిప్పి ఆడియో ద్వారా అవగాహన చేశాం. ఇప్పటికీ డిజిటల్ వాహనాలు, టాంటాం ఆటోలు ప్రజల్లో అవగాహన కోసం జిల్లాలో కొనసాగుతోన్నాయి. అంతేకాకుండా ... వివిధ వర్గాల ప్రజలు, సంస్థల సహకారం తీసుకుని సైబర్ మోసాల పట్ల అవగాహన తేవడానికి హోర్డింగులు ఏర్పాటు, స్టిక్కర్లు, పోస్టర్లు ఆటోలకు మరియు జనం గుమిగూడే ప్రాంతాలు... కార్యాలయాల వద్ద స్టిక్ చేయించాం. కేబుల్ టీవీల్లో మరియు సినిమా హాళ్లలో సైబర్ మోసాల అప్రమత్తంపై ప్రసారాలు చేయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిస్కవర్ అనంతపురం, సోషల్ మీడియా హ్యాండ్లర్స్ సహకారం తీసున్నాం. సహకరించిన అందరికీ జిల్లా పోలీసుశాఖ తరుపున కృతజ్ఞతలు.

### సైబర్ మోసాల అప్రమత్తం కోసం సహకరించిన వారికి మెమొంటోలు అందజేత

జిల్లాలో గత 14 రోజులుగా సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో సహకరించిన వారిని లిజిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూా% గారులి అభినందిస్తూ మెమొంటోలు అందజేశారు. ఎస్బీఐ మేనేజర్, డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్, యాంకర్ రమేష్, వీడియో ఎడిటర్ దుర్గ, చేతన్ కళ్యాణ్ మీడియా వర్క్స్ శివానంద, %ూజణజ% లోకల్ టివి రాజేష్, పినాకిని యాడ్స్ మురళీ, మార్క్ హాస్పిటల్, య్యూటుబర్ మస్తాన్, యాడ్స్ మధు, వీడియో గ్రాఫర్ జానీలకు ఎస్పీ చేతుల మీదుగా మెమొంటోలు అందించారు

### పోలీసు అధికారులకు మెమొంటోలు :

ఏ ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు షేక్ జాకీర్, కనుమురి సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, రఘు ప్రసాద్ , ఆర్ ఐ మధు, పీఆర్వో దామోదర్, సైబర్ సెల్ కానిస్టేబుల్ షేక్షావలిలను అభినందిస్తూ జిల్లా ఎస్పీ గారు మెమొంటోలు అందజేశారు

**2.5 కె రన్ ను పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ :**

సైబర్ సేఫ్ అనంతపురం కోసం జిల్లా పోలీసుశాఖ సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత)లో భాగంగా చేపట్టిన 2.5 కె రన్ ను స్థానిక పోలీసు పరేడ్ మైదానం వద్ద ఈరోజు జిల్లా ఎస్పీ గారు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ సారథ్యంలో ప్రారంభమైన ఈ 2.5 కె రన్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్, సప్తగిరి సర్కిల్, సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్, కోర్టురోడ్డు మీదుగా తిరిగి పోలీస్ పరేడ్ మైదానంకు చేరుకుంది. సైబర్ మోసాలపై అవగాహన కోసం తయారు చేయించిన స్టిక్కర్లను టీషర్టులకు అతికించుకుని 2.5 కె రన్ లో పాల్గొన్నారు.

ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు షేక్ జాకీర్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, శేఖర్, రఘుప్రసాద్, ఆర్ ఐ లు మధు, బాబు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బుల్ , రమేష్ నాయక్ లు , ఏ.ఆర్ %ు% సివిల్ పోలీసు సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహన, అప్రమత్తతలే కీలకం : ఎస్పీ

## నార్పల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

నార్పల,మేజర్ న్యూస్ :సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే అవగాహన, అప్రమత్తతలే కీలకమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. సైబర్ సురక్ష మన భద్రత- మన బాధ్యతలో భాగంగా నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో గ్రీన్ ఆర్మీ డిస్కవర్ అనంతపురం వారి ఆధ్వర్యంలో ఈరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొని విద్యార్థుల్లో సైబర్ మోసాలపై అవగాహన చేశారు. జిల్లాలో సాధారణ దొంగతనాల కంటే సైబర్ నేరాల్లో ప్రజలు అధికంగా డబ్బు పోగొట్టుకుంటున్నారన్నారు. సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్న తరుణంలో జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా అవగాహన తీసుకురావడమే మా లక్ష్యమన్నారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ ,క్రిప్టో,స్టాక్ మార్కెట్ ఫ్రాడ్





డెబిట్,క్రెడిట్ కార్డు ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్ ,పార్ట్ టైం జాబ్ , టాస్క్ ,జాబ్ ఫ్రాడ్ ఏపికే, లింక్ ,మెసేజీ ఫ్రాడ్ ఏఈపీయస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్, తదితర సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఈ అవగాహన ద్వారా మీ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల్లో చైతన్యం తేవాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలతో సైబర్ నేరాలు నిలువరించాలని,ఒకవేళ సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. సైబర్ క్రైం అవేర్నెస్ పై 5 నిముషాల నిడివిగల చిన్న నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. సైబర్ నేరగాళ్లు మాయమాటలతో ప్రజలను (రైతులను) ఎలా మోసగించి డబ్బు కాజేస్తారు, ఆతర్వాత బాధితులు బ్యాంకుకెళ్లి మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించడంతో సైబర్ నేరగాళ్లు అరెస్టు చేయడం వరకు విద్యార్థులు ప్రదర్శించిన తీరు ఆలోచింపజేసింది. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి సంబంధించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. సైబర్ సెక్యూరిటీ పోస్టర్ ను ఆవిష్కరించారు. సైబర్ అవేర్నెస్ పై పాఠశాల విద్యార్థులు గీసిన డ్రాయింగ్ చార్ట్లను ఎస్పీ గారు పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగీతకుమారి, గ్రీన్ ఆర్మీ డిస్కవర్ అనిల్ కుమార్, నార్పల ఎస్సై సాగర్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగంధం చెట్టు నరికివేత



పరిగి మేజర్ న్యూస్‌బీ మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశ్రమశాఖ సాంకేతిక సేవ కేంద్రంలో సోమవారం రాత్రి దుండగులు కలపను కత్తిరించడానికి ఉపయోగించే మిషన్ తో శ్రీగంధం చెట్టును కత్తిరించారు. స్థానికుల సమాచారం మేరకు పట్టు పరిశ్రమ శాఖ సాంకేతిక సేవ కేంద్రంలో ఏమి జరుగుతా ఉందో కూడా తెలుసుకోలేని స్థితిలో అధికారులు ఉన్నారా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై పాత్రికేయులు వివరణ కోరగా ఎక్కడ చెట్టు కొట్టారో తెలియదు గాలికి పడిపోయి ఉంటుందిలే అని నిర్లక్ష్యంగా సమాధానం తెలియజేశారు. అక్కడికి వెళ్లి చూడగా అసలు విషయం బయటపడింది. వెంటనే మా పై అధికారులకు తెలియజేస్తాము అని తెలిపారు. ఇందులో గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే దుండగులు కావాలని పబ్లిక్ ప్లేస్ లో శ్రీగంధం చెట్టు నరికారా? ఆ చెట్టు వల్ల అధిక లాభం రాదు అని వదిలేశారా?. ఇలా చేయొచ్చు అనే సంకేతం వదిలి వెళ్లారా ఏంటి అనేటువంటిది స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది.

## గిరిజన గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

**-6,7,8,9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్లకు ధరఖాస్తుల ఆహ్వానం**

**- జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గొల్లదొడ్డి (సేవాఘడ్) గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి నూతన ప్రవేశాల కోసం అర్హత పరీక్షకు జిల్లాలోని గిరిజన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఐదవ తరగతిలో 80సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఈ సీట్లలో రిజర్వేషన్ ప్రకారం ఎస్టీలకు 78శాతం, ఎస్సీ 12శాతం, బీసీ-5శాతం, ఓసి -2శాతం, ఏఈక్యూ-3శాతం సీట్లు కేటాయింపు జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష కోసం హెచ్‌టిటిపి://టిడబ్ల్యూఆర్ఈఐఎస్‌ఈటి. ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మార్చి 25 తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 6న సేవాఘడ్ గురుకుల పాఠశాలలో వ్రాత పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా విద్యార్థులకు గురుకుల పాఠశాలలో సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. సేవాఘడ్ గిరిజన గురుకుల పాఠశాలలో 6,7,8,9 తరగతుల్లో కూడా బ్యాక్ లాగ్ ఖాళీ సీట్లు ఉన్నాయని, ఈ సీట్లను ఎస్టీ విద్యార్థులతో మాత్రమే భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిఉన్న కావాల్సిన విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్‌లోనే ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజినేయులు తెలిపారు. గిరిజన ప్రజలు మరిన్ని వివరాల కోసం సేవాఘడ్ ప్రిన్సిపల్ ఫోన్ నెం. 9885369079, 8978239363, 9550655840కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పిల్లలకు సమర్థ వంతంగా బోధన చేయండి : ఎంఈఓ



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : పిల్లలకు సమర్థ వంతంగా బోధన చేయాలని ఎంఈఓ లు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి లు తెలి పారు. అంగన్వాడి టీచర్లకు ఆరు రోజుల శిక్షణా శిక్షణ ఇవ్వగా.. మంగళవారం తో తరగతులు ముగింపు పలకడం జరిగింది. సందర్భంగా అంగన్వాడీ టీచర్ల తో ఎంఈ ఓ లు మాట్లాడుతూ బాల్య దశలో విద్యా బోధన బాగా అలవర్చుకున్న అట్లయితే మంచి భవిష్యత్తుకు పునాదులు వేసిన వారు అవుతారని తెలిపారు. డి ఆర్ పి రెడ్డప్ప, మహేష్ రెడ్డి, నాగేంద్రులు చెప్పిన విధంగా సూపర్వైజర్లు నరసమ్మ ,లక్ష్మీదేవి, మౌలాబిల పర్యవేక్షణలో ఈ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బహుమతులు సాధించిన బ్లూ మూన్ విద్యార్థులు

కదిరి, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత.. ప్రమాదాల నివారణ అనే అంశంపై కదిరి రూరల్ అప్ గ్రేట్ సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో బ్లూ మూన్ విద్యార్థులు పోటీల్లో పాల్గొని బహుమ తులు గెలుపొందారు. విద్యార్థులు తమీమ్, నేత్ర శ్రీ, దీక్షిత రెడ్డి, జగన్మోహన్, ధృవీ, సాయి పూర్ణిమ బహుమతులు సాధించగా విద్యాసంస్థల అధినేత



మంచి శివశంకర్ విద్యార్థుల ను అభినందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యుడు సురేం దర్ రెడ్డి, ఇన్చార్జ్ మాధవ రెడ్డి, వ్యాయా మ ఉపాధ్యాయులు రామాంజులు రెడ్డి పాల్గొ న్నారు.

# మడకశిర, కదిరి ప్రాంతాల్లో సౌర నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి..

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర, కదిరి ప్రాంతాలలో సౌర నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ మీటింగ్, 2025 -26 సంవత్సరానికి సంబంధించి డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంకల్ప ఫండ్స్, ప్రణాళికను రూపొందించాలని నైపుణ్య అభివృద్ధి కమిటీతో పాటు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కంపెనీ అవసరాలకు అనుగుణంగా యువ నిపుణులను గుర్తించాలన్నారు. ఇంటి నుండి పని చేయడానికి మహిళా నిపుణులను గుర్తించడానికి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య కేంద్రాల ద్వారా విరివిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారు ఉపాధి పొందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బెల్ కంపెనీ అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని మడకశిర ప్రాంతంలోని నైపుణ్య అభివృద్ధి అధికారికి ఆదేశించారు. జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులు గుర్తించాలని అందుకు తగిన విధంగా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో జతకట్టడానికి, కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువ నిపుణులకు అవసరమైన శిక్షణను అందించడానికి పరిశ్రమలతో చర్చించాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. జిల్లాలో పదవ తరగతి , ఇంటర్మీడియట్, డిగ్రీ,డిప్లొమా, ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకు మునుపు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి నైపుణ్య కార్యక్రమాల గురించి పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్స్ ద్వారా జరిగే కార్యక్రమాలు, స్కిల్ కాలేజీ ద్వారా యువతకు ఇస్తున్న శిక్షణలు, సంకల్ప్ ప్రోగ్రాము ద్వారా నిర్వహించే శిక్షణల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ నాగరాజు లీడ్ బ్యాంకు మేనేజర్ రమణ కుమార్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, సీడాప్ జేడీఎం సూర్య నారాయణ, డిఆర్డిఏ పిడి నరసయ్య కమిటీ సభ్యులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పంట సాగులో మెలకువలు పాటించాలి : ఏవో

నంబుల పూలకుంట, మేజర్ న్యూస్: మండలంలోని రైతులు వరి పంట సాగులో మెళకువలు పాటించాలని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ధనియాని చెరువు, వంకమద్ది గ్రామాల్లో సాగు చేసే వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సరైన ఎరువుల యాజమాన్యం వరిలో తప్పకుండా పాటించాలి దుక్కిలో 200 కిలోల సూపర్, 50 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్, 20 కిలోల జింక్ సల్ఫేట్ తప్పనిసరిగా వేయాలన్నారు. అలాగే కలుపు తర్వాత 30 నుండి 40 రోజుల మధ్య కాలంలో, యూరియా 50 కిలోల, పొటాష్ 25 కిలోల తప్పనిసరిగా చల్లుకోవాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు బట్టి 13-0-45 5 గ్రాములు/ లీటర్, చిలేటెడ్ జింక్ రెండు గ్రాములు, లీటర్ కలిపి పిచికారి చేసుకోవాలి. అలాగే బ్యాక్టీరియల్ బ్లైట్ ( ఆకు ఎండు తెగులు) ఉన్నచోట స్ట్రెప్టోమైసిన్ 40 గ్రాములు, టెట్రాసైక్లిన్ 40 గ్రాములు ఎక రానికి కలిపి పిచికారి చేసుకోవాలి. కొద్దిచోట్ల ఎర్ర నల్లి





ఉండటం గమనించి నివారణకై ఓమైట్ పిచికారి చేసుకోవాలి. అలాగే సాగు చేసే ప్రతి రైతు పచ్చి రొట్టె ఎరువులు వాడకం జీవన ఎరువులు వాడటం, కొనలు తుంచి నాటడం, కాలిబాటలు వదులుకోవడం వంటి పద్ధతులను తప్పనిసరిగా రైతులు పాటించవలెను అని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వంకమద్ది గ్రామం రైతులు నరసింహులు, మౌలానా తో పాటు ఎంపీఈఓ సలీం పాల్గొనడం జరిగింది.

# అంతరగంగలో పౌరాణిక నాటకోత్సవాలు..

కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని అంతర గంగా గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మహాశివరాత్రి లుపురస్కరించుకుని, గొప్ప ఉచితపౌరాణిక నాటకోత్సవములు రాష్ట్ర ప్రభుత్వం పౌరాణిక నాటక కళాకారుల ఆధ్వర్యము నందు పలు గ్రామాలలో ప్రదర్శించడం జరుగుతున్నది, ఈ సందర్భంగా సోమవారం రాత్రి అంతర గంగా గ్రామం నందు 10 గంటలకు నాటకములు ప్రారంభించారు, ఇందులోపౌరాణికనాటకములు పాన్పు శీను, చింతామణి భవాని శీను, శ్రీరామాంజనేయ యుద్ధం, తలారి రాముడు, గయోపాఖ్యానం శీను, హరిచంద్ర వారణాసి



శీను పౌరాణిక నాటకాలు ప్రదర్శించడం జరిగినది, నాటకములను చూడడానికి చుట్టపక్కల గ్రామాల నుండి ప్రేక్షకులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఈ సందర్భంగా పౌరాణిక నాటక కళాకారులు సంఘం నాయకులు మండల అధ్యక్షుడు బాటా వెంకటేష్, సెక్రెటరీ అరవకూరు మల్లరాయుడు, నారాయణపురం మల్లికార్జున, కావలి ఈశ్వరయ్య, కళాకారుల సంఘం మండల ప్రచార కార్యదర్శి విలేఖరి ఎర్రి స్వామి ,కళాకారుల సంఘం మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహాశివరాత్రులు పురస్కరించుకొని ప్రత్యేకంగా పౌరాణిక నాటకోత్సవములు ప్రదర్శించడం ఎంతో సంతోషకరమైన విషయమని, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక అభినందనలు మండలకళాకారులు సంఘం తరఫున తెలియజేశారు. పౌరాణిక నాటకాలు కనుమరుగవుతున్న ఈనాటి కాలంలో నాటక కళాకారులు ఎంతోమంది కూడేరు మండల వ్యాప్తంగా ఉన్నారని వారు తెలియజేశారు , ప్రదర్శించిన పౌరాణిక నాటకములన్నియు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, పౌరాణిక నాటక కళాకారులంతా రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పౌరాణిక నాటక నిర్వాహకుడు మస్తాన్, ట్రైలర్ వెంకటేష్ విలేకరులకు తెలిపారు ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు, ముద్దులాపురం గోవిందు, సి,విశ్వనాథ్, ఆంజనేయులుహార్మోనిస్టులు పాల్గొన్నారు.




## పేద కుటుంబానికి నిత్య సురభి ట్రస్ట్ చేయూత

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి చేతుల మీదుగా పేద కుటుంబానికి నిత్యవసర సరుకులను అందించారు. ట్రస్ట్ సభ్యులు చంద్రకళ వారి భర్త కీర్తిశేషులు కేశవరెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా, వీరి సాకారంతో మంగళవారం అనంతపురం రూరల్ సోములదొడ్డి గ్రామంలో ఉన్నటువంటి చౌడప్ప అనే వృద్ధుడి కుటుంబానికి 31 రకాల వస్తువులను, అలాగే ఒక బియ్యం ప్యాకెట్ ను అందించారు. చౌడప్ప అనే వృద్ధుడు గత కొన్నేళ్లుగా చర్మవ్యాధి సమస్యతో బాధపడుతున్నారు. ఏ పని చేయలేని పరిస్థితిలో ఇబ్బందులతో ఉన్నారు. ఈ విషయాలను గమనించిన నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ నిర్మలమురళి ఇవాళ వారికి సహాయం అందించారు. అలాగే మందుల కోసం 2000 రూపాయలను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అవసరంలోను ఆపదలోను సహాయం చేయాలని కోరారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మరింతమంది పేదలకు సహాయం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి, చాముండేశ్వరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ వైర్లను అపహరించిన గుర్తుతెలియని వ్యక్తులు





**మడకశిర,మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ పరిధిలో ని మల్లినాయకన పల్లి గ్రామానికి చెందిన సదాశివరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హనుమంత రాయుడు ,మాపప్ప, గోపాల్ రెడ్డి అనే రైతుల పొలం వద్ద మంగళవారం తెల్లవారుజామున బోర్ మోటార్ కు అమర్చిన కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి ఎత్తుకెళ్లారు. ఇటువంటి సంఘటన వలన రైతులు మోటార్లను బయటకు తీసి మరల కేబుల్ ఫిట్ చేసే సమయానికి పంటకు నీరు పెట్టలేక పంటలు ఎండిపోవడంతో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు . కేబుల్ వైర్లు అపహరిస్తున్న వ్యక్తులను పోలీస్ అధికారులు పట్టుకొని, పంటలను కాపాడాలని పోలీస్ అధికారులను రైతులు విన్నవించారు.

## టిప్పర్ కింద పడి యువకుడి దుర్మరణం

ధర్మవరం మేజర్ న్యూస్: టిప్పర్ కింద పడి ఓ యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని శాంతినగర్ కు చెందిన పెద్ద పోతలయ్య, అరుణ దంపతులకు కుమార్తె మాదవి, కుమారుడు వినోద్ కుమార్(20) ఉన్నారు. వినోద్ కుమార్10వతరగతి వరకు చదువుకున్నాడు.అయితే తండ్రిపోతలయ్య బార్బర్ షాప్ నిర్వహిస్తున్నాడు. కుమారుడు వినోద్ కుమార్ కూడా నాయిబ్రాహ్మణవృత్తి చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో సిమెంట్ ఇటుకల లోడుతో టిప్పర్ బత్తలపల్లి వైపు నుంచి ధర్మవరం పట్టణంలోకి వెళ్తొంది. అయితే టిప్పర్ కదిరి గేటు వద్దకు రాగానే అక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు చేసు విన్నారు. అయితే అక్కడ వన్వే ఉండటంతో వినోద్కుమార్ ద్విచక్రవాహనంలోటిప్పర్ ను దాటుకుని వెళ్లడానికి ప్రయత్నిస్తున్న సమయంలో పక్కనే ఉన్న బురదగుంటలో ద్విచక్రవాహనం జారడంతో టిప్పర్ కిందపడ్డాడు. దీంతో వినోద్కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఉన్నఒకగానొక్క కుమారుడు మృతిచెందడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు.



# మున్సిపల్ కార్మికుని కుటుంబానికి అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి

- అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుడు సూర్యనారాయణ
- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో కార్మికుని కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ
- అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన టీడీపీ నాయకులు
- కార్మికుని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

**అనంతపురం క్రైం,/ అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరపాల కసంస్థలో పని చేస్తున్న కార్మికుడు సూర్యనారాయణ మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సంతాపం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజులుగా అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న సూర్యనారాయణ మంగళవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి తాను అసెంబ్లీ సమావేశాల్లో ఉండటంతో కార్మికుని కుటుంబాన్ని పరామర్శించాలని టీడీపీ నాయకులను ఆదేశించారు. టీడీపీ సీనియర్ నాయకుడు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సుందర్, మాజీ కార్పొరేటర్ సరుపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి నాయకుడు దరూర్ ఓబుల్ నాయుడు ఇతర నాయకులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మార్చురీలో ఉన్న సూర్యనారాయణ మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కార్మికునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారని ప్రస్తుతం కుమార్తె బీటెక్ కంప్లీట్ పూర్తి చేసుకోగా కుమారుడు ఇంటర్



చదువుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కుటుంబం పెద్ద చని పోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యేకి వివరించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ మున్సిపల్ ఆరోగ్య అధికారి, కమిషనర్లతో మాట్లాడారు. సూర్యనారాయణ ఉద్యోగం ఆయన భార్యకు ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో టీడీపీ నాయ కులు సూర్యనారాయణ అంత్యక్రియలకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్ లో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# కృష్ణానది యాజమాన్యం బోర్డ్ తరలింపును ఆపండి

- జలసాధన సమితి డిమాండ్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం జలసాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు జలసాధన సమితి నాయకులు మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి డిప్యూటీ తహశీల్దార్ కు పలు డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మరియు డివిజన్ నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, చైతన్య గంగిరెడ్డి మాట్లాడుతూ విభజన చట్టంలో కృష్ణానది యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. 10 సంవత్సరాల నుండి హైదరాబాదులోనే ఉన్నది నేడు దానిని విజయవాడకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల రాయలసీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని అతి తక్కువ వర్షపాతం అతి తక్కువ నదీ జలాలు పారే రాయలసీమలో కృష్ణా నది బోర్డ్ ఏర్పాటు చేయకుండా వర్షపాతం ఎక్కువ ఉండి అధిక శాతం కృష్ణా జలాలు అందే ప్రాంతంలో ప్రకాశం బ్యారేజ్ నుండి ఏటా వందల టిఎంసిలు సముద్రం పాలయ్యే విజయవాడలో ఏర్పాటు చేయడం న్యాయం కాదన్నారు. కరువు ప్రాంతం రాయలసీమలో కృష్ణ అన్నది ప్రవహిస్తున్న కర్నూలు లో కృష్ణానది బోర్డు ఏర్పాటు చేయాలని, హంద్రీనీవా కాలువ లైనింగ్ రద్దు చేసి కాలువ వెడల్పు చేయాలని, రాయలసీమ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ ద్వారా 30 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని, మడకశిర బ్రాంచ్ కాలువ వెడల్పు చేయాలని రాయలసీమ ప్రాజెక్టులు అయినటువంటి



హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులు 35 సంవత్సరాలు గడిచిన పూర్తి కాలేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భూభాగంలో రాయలసీమ 45 శాతం భూభాగం ఉందని ఆ లెక్క ప్రకారం సాగునీటి బడ్జెట్లో రాయలసీమకు 45 శాతం నిధులు కేటాయించాలనివచ్చే రెండేళ్లలో అయినా రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 30 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, హిందూపురం పెనుగొండ మడకశిర నియోజక వర్గాల్లోని 265 చెరువులను హంద్రీనీవా నీటితో నింపాలని, రాయల సీమను కరువు, వలస, రైతుల ఆత్మహత్యల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి, ఏపీపీ ఇందాద్, బిఎస్పి శ్రీరాములు, సిపిఐ నాయకులు వినోద్ కుమార్, శివప్ప, పట్టు రైతుల సంఘం అధ్యక్షులు శివకుమార్, డిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షులు అనంద రంగారెడ్డి, పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి, ఉమర్ ఫరూక్, పరిసర వాది చౌడప్ప, చైతన్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తిప్పే స్వామి, నవీన్ కార్మిక నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ మహిళ ఐటిఐ కళాశాల సమీపంలో నార్పల మండలం నర్సాపురం గ్రామానికి చెందిన పవన్ (20) అనే ఐటిఐ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. నగరంలోని ఓ ఇంటిలో ఉంటూ ఐటిఐ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. నగరంలోని ఐటిఐ కళాశాలలో చదువుతున్న విద్యార్థినితో అతను ప్రేమలో పడ్డాడు. గత రెండు రోజుల నుంచి ఆమె ఫోన్ మాట్లాడడం లేదని తీవ్ర మనస్తపం చెందిన అతను సోమవారం రాత్రి ఫోన్ మాట్లాడుకుంటూ బయటికి వచ్చాడు. తన రూమ్ లో ఉన్న ఇతర స్నేహితులకు తాను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపాడు. దీంతో వారు రైల్వే ట్రాక్ వెంబడి వెళ్లి ప్రభుత్వ ఐటిఐ మహిళా కళాశాల సమీపంలో మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని రైల్వే ఎస్సై వెంకటేష్ పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హిందూపురం మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతి

### పూలమాలలు వేసి నివాళులర్పించిన వైసిపి నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం దివంగత మాజీ ఎమ్మెల్యే రంగ నాయకులు సతీమణి



ఈశ్వరమ్మ మంగళవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, ముదిరెడ్డిపల్లి లోని వారి స్వగృహం నందు, ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుమారులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కౌన్సిలర్లు మద్దన జయప్ప, మహేష్ గౌడ్, నాయకులు రామకృష్ణా రెడ్డి, శివా రెడ్డి, బండి రాము, గోవింద రెడ్డి, సడ్లపల్లి శబరీష్ రెడ్డి, కురుబ శ్రీనాథ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కు అభినందన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని సేవా దృక్పథం అలవర్చుకోవాలని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల డైరెక్టర్ పి గోపాల్ అన్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని కోల్హాపూర్ పట్టణంలోని శివాజీ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 16నుంచి 22వ తేదీ వరకు శివాజీ విశ్వవిద్యాలయం మరియు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (జాతీయ సమైక్యత శిబిరం) లో స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం బి.ఏ విద్యార్థిని, మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ ముండ్ల విమల రాణి పాల్గొని వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న విమల రాణి అభినందన కార్యక్రమాన్ని మంగళవారం కళాశాలలో నిర్వహించారు. అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ పి గోపాల్ విద్యార్థినిని అభినందించి మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారు కావడానికి జాతీయ సేవా పథకం దోహదం చేస్తుందన్నారు. కొల్హాపూర్ లో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో విమల రాణి నృత్య ప్రదర్శనల ద్వారా సంస్కృతి సాంప్రదాయాలు, జీవనశైలి



గురించి చక్కగా ప్రదర్శించి, ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. తమ కళాశాల విద్యార్థిని ఈ శిబిరంలో పాల్గొనడం తమ కళాశాలకు గర్వకారణం అన్నారు. వాలంటీర్ విమల రాణి మాట్లాడుతూ వారం రోజులు పాటు నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొనడం జరిగిందన్నారు. విమల రాణిని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు ఎస్. శివయ్య, వై.నాగార్జున, కళాశాల ప్రజా సంబంధాల అధికారి బసెట్టి క్రిష్ణయ్య, పాల్గొన్నారు.



## రాయంపల్లి, వ్యాసాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**సొంత భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి : ఏడిఏ పద్మజ, ఏవో శుభకర్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని సొంత భూమి ఉన్న ప్రతి రైతు ఆధార్ తరహాలో ఉండే 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రామాణికంగానే వ్యవసాయ పథకాలు, విత్తన రాయితీలు పొందేందుకు అర్హత కలిగి ఉంటారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పద్మజ, మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని రాయంపల్లి, వ్యాసాపురం రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా నాయకులు ఓబుల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ పద్మజ మాట్లాడుతూ ప్రతి రైతు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ వ్యవసాయ సిబ్బందికి సమర్పిస్తే వారు రైతు విశిష్ట సంఖ్య కోసం తమ వివరాలు నమోదు చేస్తారని అవగాహన కల్పించారు. భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడాలని, విచక్షణ రహితంగా, ఎక్కువ మోతాదులో ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, ప్రతి రైతు జీవన ఎరువులు ట్రైకోడెర్మా విరిడి, పి. ఎస్. బి వాడకాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఏవో శుభకర్ మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు అర్హత కలిగి ఉంటారని రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఎండు తెగులు నివారణకు పశువుల ఎరువుతో ట్రైకోడెర్మా విరిడి కలిపి వేసుకోవాలని చెప్పారు. కంది పంటలో అధిక దిగుబడులు సాధించడానికి నూతన వంగడాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సీ. మీనాక్షి, కె. వన్నప్ప, రాయల్ పల్లి, వ్యాసాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.



## జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**ముగిసిన ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ, ఎంపీడీవో, తహసిల్దార్, ఎస్సై**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ ఎంఈఓ లు మల్లారెడ్డి హరికృష్ణ, సిడిపిఓ డా. బిఎన్. శ్రీదేవి, ఏసిడిపిఓ ఎల్లమ్మ పాల్గొని, సూపర్వైజర్ సురేఖ ఆర్పీలు ఫక్రుద్దీన్, మోహన్ రాజు, వై మహేష్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాలలో భాగంగా ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసిందని ఈ కార్యక్రమాల వల్ల అంగన్వాడీ టీచర్లకు దిశా నిర్దేశాలు తెలపడం జరిగిందని ఈ కార్యక్రమంలో 1. శరీరక అభివృద్ధి 2. భాషాభివృద్ధి 3. మేదో అభివృద్ధి 4. సాంస్కృతిక అభివృద్ధి 5. సామాజిక అభివృద్ధి 6. సౌందర్య మాటలు పాటలు అభివృద్ధి కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారని, ఈ కార్యక్రమాలు అంగన్వాడి టీచర్లకు మూడు సంవత్సరాలు పాటు 120 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఏడాది 40 రోజులు శిక్షణ కార్యక్రమం కొనసాగునుండగా, అందులో ఆరు రోజులు ఆఫ్లైన్లోనూ, మిగిలిన 36 రోజుల్లో ఆన్లైన్లోనే శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. 3-6 సంవత్సరాల పిల్లలో పునాది, అభ్యసన, ఫలితాలు మెరుగు పరచడానికి, అంగన్వాడి టీచర్ల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడం , ప్రీ స్కూలు పిల్లలను పాఠశాలలకు సంసిద్ధం చేయడం శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే సైబర్ నేరాల గురించి, బాల్య వివాహాల గురించి అంగన్వాడి టీచర్లకు అధికారులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భూ ఎన్రోల్మెంట్ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**పట్టా ఒకటే కాకుండ డి పట్టా పాస్ పుస్తకలు ఉన్న ప్రతి ఒక్కరైతుకి భూ ఎన్రోల్మెంట్ చేయాలి**



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తాలూక వ్యాప్తంగా ఉన్నటువంటి భూ ఎన్రోల్మెంట్ సమస్యలను రాష్ట్రప్రభుత్వం అధికారులు తక్షణమే తీర్చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాయదుర్గం తాలూక ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పట్టా పాస్ పుస్తకం సర్వే నెంబరు ఎంటర్ చేసిన తర్వాత ఆ సర్వే నెంబర్ సక్సెస్ అయితే అందులో మరో తమ్ముడు ఉంటే మరల ఆల్రెడీ ఎన్రోల్మెంట్ అని చూపించడం, డి పట్టాలోనైతే పూర్తిస్థాయిలో ఆప్షన్ ఏ కనిపించకపోవడం, సర్వర్ సమస్యలతో పూర్తిగా ప్రజలు ఒకటికి రెండుసార్లు సచివాలయాలు చుట్టూ తిరుగుతూ నాన ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు రాయదుర్గం మండలంలో 14,000 మంది రైతులు ఉంటే కేవలం 3939 మంది రైతుల భూ ఎన్రోల్మెంట్ నమోదు అయ్యింది అదేవిధంగా బొమ్మనహాళ్ మండలంలో 9,000 మంది పైగా రైతులు ఉంటే కేవలం 2,300 మంది రైతులకు ఎన్రోల్మెంట్ అయింది గుమ్మగట్ట మండలంలో 8,828 మంది రైతులు ఉంటే కేవలం 1,020 మాత్రమే నమోదు అయింది. హీరేహాల్లో మండలంలో 10,000 మంది రైతులకు పైగ ఉంటే ఇప్పటికీ 3200 మంది రైతులకు మాత్రమే ఎన్రోల్మెంట్ కావడం జరిగింది. ఇదిలా ఉంటే ఎల్ పి ఎం క్యూబిక్ నంబర్లు ఉంటేనే రేపటి రోజున అన్ని రకాల పథకాలకు వర్తిస్తాయని అధికారులు చెప్పడం ద్వారా ప్రజలు అయోమయంలో పడుతూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పట్టా భూములైన డి పట్టా భూములైన పాస పుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఎన్రోల్మెంట్ చేసే విధంగా ప్రభుత్వం ఆన్లైన్ లో ఆప్షన్స్ ని పెట్టేల చూడాలి పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలన్నీ వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. తక్షణమే రైతుల సమస్యలను తీర్చాలని పట్టా రైతులతో పాటు ఢీ పట్ట రైతులకు కూడా న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు.

## శ్రీ చంద్రమౌళీశ్వర రథోత్సవ ఆహ్వాన పత్రికలను

**ఆవిష్కరించిన వీరశైవ సంక్షేమ సమాజం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ స్థిత శ్రీశ్రీశ్రీ చంద్రమౌళీశ్వర మహారథోత్సవ ఆహ్వాన పత్రికలను దేవదాయ, ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్, మేనేజర్ కె రాణి ( ఇన్చార్జ్ ) వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీర శైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, ఆర్డిటి మల్లికార్జున మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగి ఉండి పురాతన చరిత్ర కలిగి ఉన్న శ్రీ శ్రీ శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మహా రథోత్సవానికి ఉమ్మడి అనంత జిల్లా నుంచే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలు, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, భక్తాదులు తరలి వస్తారని గుర్తు చేశారు. ఉరవకొండ పట్టణానికి తలమానికంగా ఉండే గవి మఠం బ్రహ్మోత్సవాలకు కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా , అన్ని వర్గాల, స్వచ్ఛంద సంస్థల వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బ్రహ్మ రథోత్సవంలో మహాఘట్టమైన అడ్డ పల్లకి మహోత్సవం, లంక దహనం ఉత్సవాల్లో యావన్మంది పాల్గొని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి, శ్రీ గవి సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి కృపను పొందాలని వీరశైవ సంక్షేమ సమాజం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు గంగాధర్, ఆమిద్యాల యోగేష్ స్వామి, రాకెట్ల వీరేష్ స్వామి, మోపిడి చంద్ర, బొజ్జప్ప గవి మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మీనాక్షమ్మ వర్ధంతి

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వేలాది మంది పేదప్రజల కంటిచూపుకు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు కారకురాలైన స్వర్గీయ మీనాక్షమ్మ ఆరవ వర్ధంతి వేడుకలను కుందుర్పి మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో సామాజిక సేవాకర్త పేరుపొ%శీ% దిన మీనాక్షమ్మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికాంత్ రమణ సతీమణి స్వర్గీయ మీనాక్షిమా వర్ధంతి వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని విలువల బడులలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు రఘువీరా శ్రీకాంత్ లు మాట్లాడుతూ మీనాక్షమ్మ ఫౌండేషన్ పేరుతో రవికాంత్ రమణ విస్తృతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. అందులో భాగంగానే కుందుర్పి మండలంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన విలువల బడులకు తన తోడ్పాటున అందించడం చాలా సంతోషమన్నారు. అనంతరం మీనాక్షమ్మ చిత్రపటానికి



పూలమాల ఉంచి విలవబడి విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విలువలబడి ఉపాధ్యాయులు కావ్య మర్రిస్వామి, నాగరాజు, లీలావతి, అనిత, శ్రీలత, సౌమ్య, దిలీప్, రఘు, హనుమంత రాయుడు, మంజునాథ్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సరస్వతి పూజ

మదకశిర, మేజర్ న్యూస్ :స్థానిక ప ట్టణంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సరస్వతి దేవిని వివిధ రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీర్వాదం తీసుకున్నారు..ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయంలో అనంతను అగ్రగామిగా నిలుపుతాం

**– అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన..**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆదాయంలో ఐదో స్థానంలో ఉన్న అనంత జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం అసెంబ్లీలో ఆయన అనంతపురం జిల్లా గురించి ప్రస్తావిస్తూ... దేశంలో అత్యంత తక్కువ వర్షపాతం నమోదవుతున్న జిల్లా అనంతపురమే అన్నారు. అత్యంత వెనుకపడ్డ జిల్లాకు సాగునీరు అందిస్తే అక్కడి రైతులు బంగారు పంటలు పండిస్తారన్నారు. ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా మార్చటానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. కాలవ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గం ప్రాంతం ఎడారిగా మారిపోతున్న నేపథ్యంలో ఎడారి నివారణ చర్యలు చేపట్టామని ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో అనంత జిల్లా ఆదాయంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో తీసుకొస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# రసాభాసగా మున్సిపల్ సాధారణ సమావేశం





**– తారాస్థాయికి చేరిన వైఎస్సార్సీపీ కౌన్సిలర్ల మధ్య వర్గపోరు**

**– ఒకరికొకరు దూషణలు, బూతులు తిట్టుకున్న వైనం**

**– ఆక్రోషంతో తోపులాట, పోలీసుల రంగప్రవేశం**

రాయదుర్గం, మేజర్ న్యూస్: మున్సిపాల్టీలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ కౌన్సిలర్ల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరింది. రెండు వర్గాలుగా విడిపోయి రాయదుర్గం మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తోపులాట, బూతులు తిట్టుకుని, ఒకానొక స్థాయిలో కొట్టుకునే వరకు వెళ్లిన సంఘటన మంగళవారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశం లో జరిగింది. మున్సిపల్ సాధారణ సమావేశం ప్రారంభమై అజెండా చదువుతున్న సమయంలో వైఎస్సార్సీపీలో చేర్ పర్సన్ ను వ్యతిరేకిస్తున్న మరోవర్గం కౌన్సిలర్లు, కౌన్సిల్ హాల్ లోకి ఒక్కొక్కరుగా రంగప్రవేశం చేశారు. చదువుతున్న అజెండాను ఆపాలని చెబుతూ, కోరం లేకపోయినా మున్సిపల్ సమావేశం ఎలానిర్వహిస్తారని మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డిని 12వ వార్డు కౌన్సిలర్ బండి అజయ్ ప్రశ్నించారు. ఈ సమయంలో వేర్ పర్సన్ వర్గం, వ్యతిరేక వర్గం మధ్య జరిగిన వాదోపవాదాలతో సమావేశం రసాభసగా మారింది. అవిస్వాస తీర్మానం ప్రవేశపెడితే తనకే ఓటు వేయాలని రూ.50 వేలు ఇస్తే, తీసుకున్న వారు ఆమెకు సపోర్ట్ చేస్తున్నారని 4వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస రెడ్డి అనడంతో, 11వ వార్డుకు చెందిన కౌన్సిలర్ లావణ్య అభ్యంతరం వ్యక్తం చేసింది. కావాలంటే ప్రమాణానికి సిద్ధమని సవాల్ విసిరింది. ఇదే సమయంలో చేర్మన్ డ్రైవర్ కౌన్సిల్ హాల్ లోకి ప్రవేశించి వాదోపవాదాలను చిత్రీకరిస్తుండగా 14వ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ వైస్ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్ కౌన్సిల్ హాల్ లోకి వచ్చి వీడియో తీయడానికి నీవెవరు? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మున్సిపల్ సమావేశం అర్ధాంతరంగ వాయిదా వేస్తూ చేర్ పర్సన్ పొరాళు శిల్ప ప్రకటించారు. ఈ సందర్భంగా కోరం పై చర్చించడానికి చేర్మెన్ వ్యతిరేక వర్గంతో పాటు టీడీపీ కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్ చాంబర్ లోకి ప్రవేశించారు. ఈ విషయం తెలుసుకున్న చేర్మెన్ వర్గం కౌన్సిలర్లు కూడా కమీషనర్ చాంబర్ లోకి ప్రవేశించి వాగ్వివాదాలు చేసుకున్నారు. కమీషనర్ ఎదుటే తోపులాట, కొట్టుకునే స్థాయికి వాదోపవాదాలు జరిగాయి. దీంతో మున్సిపల్ కమీషనర్ తన చాంబర్ నుండి బయటకు వెళ్లిపోయారు. ఆ సమయంలో వైఎస్సార్సీపీ కౌన్సిల్ ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఆ తంతును టీడీపీ కౌన్సిలర్లు నిస్తేజంగా చూస్తూ ఉండి పోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఇరువర్గాలను సద్దుమణిగించారు. అనంతరం చేర్మెన్ వ్యతిరేక వర్గమైన కౌన్సిలర్ బండి అజయ్, మున్సిపల్ వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష మీడియాతో మాట్లాడుతూ గతనాలుగేళ్లుగా తమ వార్డుల అభివృద్ధి పై మున్సిపల్ చేర్పర్సన్ శీతకన్ను ప్రదర్శించారని ఆరోపించారు. చేర్మెన్ ఇంట్లో ఆమె ఒక్కరే చేర్మెన్ కాదని, ఇంట్లో ఉన్నవారంతా చేర్మెన్లుగా అధికారం చెలాయిస్తున్నారని విమర్శించారు. టీడీపీ కౌన్సిలర్లు ప్రశాంతి, పద్మజ మాట్లాడుతూ వార్డు సమస్యల గురించి మాట్లాడి పరిష్కారం చేసుకునే ప్రయత్నం చేయాల్సిన వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయి గొడవలు పడడం సమంజనం కాదు. మున్సిపాల్టిలో అధికారంలో ఉన్నవారే అలా గొడవలు పడుతుంటే మేము చూస్తూ మిన్నకుండి పోయామన్నారు. అనంతరం మున్సిపల్ చేర్పర్సన్ పొరాళు శిల్ప మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వర్గంలో ఉన్న వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు ఉద్దేశ్య పూర్వకంగానే సమావేశం జరుగకుండా అడ్డుతగులుతున్నారని విమర్శించారు. సొంత అజెండా తయారు చేస్తున్నారని ఆరోపించడం సరికాదన్నారు. గత నాలుగేళ్లుగా వారి వారి వార్డుల్లోని సమస్యలపై ఏనాడు దృష్టి సారించని వారు, మేము అజెండాలో పెట్టి, మంజూరైన అభివృద్ధి పనులు కూడా చేయించకుండా వారే అడ్డుపడ్డారని విమర్శించారు. ఏది ఏమైనా రాయదుర్గం మున్సిపల్ కౌన్సిల్‌లో మంగళవారం జరిగిన వాగ్వివాదం రాయదుర్గం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# పోలీసుల అనుమతి పేరుతో డ్రామాలు ఆపు..

**– పెద్దారెడ్డిని హెచ్చరించిన తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్లు – పోలీసులను నిబంధనలు పెట్టింది నీకు మాత్రమే కదా నీ కొడుకులేమయ్యారు అంటూ ప్రశ్న**

**– గత ఐదేళ్ల కాలంలో పోలీసులను అడ్డుపెట్టుకొని చేసిన అరాచకాలు మర్చిపోయావా..?**



**అనంతపురం, మేజర్ న్యూస్:** పోలీసుల అనుమతి పేరుతో డ్రామాలను ఆపు పెద్దారెడ్డి అంటూ తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం తాడిపత్రి పట్టణంలో వారు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఉంటూ నోటికొచ్చినట్లు మాట్లాడడం సబబు కాదని హెచ్చరించారు. గత ఐదేళ్ల కాలంలో పోలీసులను అడ్డుపెట్టుకొని చేసిన అరాచకాలను మర్చిపోయావా అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేసి నేడు నీతులు మాట్లాడడం నీకు తగదని హెచ్చరించారు. పోలీసులు కేవలం నీకు మాత్రమే అడ్డు చెబుతున్నారని నీ కొడుకులకు మాత్రం ఎలాంటి ఆంక్షలు పెట్టలేదని వారు మాత్రం విదేశాలలో జల్సాలు చేస్తున్నారని సామాన్య కార్యకర్తలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడు అని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని గత ఐదేళ్ల కాలంలో పందికొక్కుల దోచుకుని విదేశాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సజ్జలదిన్నే అంశంలో ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తమ ఎమ్మెల్యే అశ్విత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని దాని గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా నీకు లేదని హెచ్చరించారు. సజ్జలదిన్న గ్రామం నుంచే అభివృద్ధిని చేసి చూపాలని అక్కడి నుంచే శ్రీకారం చుట్టారని తెలిపారు. తాము మంచి వారం కాబట్టే నీకు ఇప్పటికీ కూడా గన్మెన్లు, గన్ కు సంబంధించి లైసెన్సులో అందించారని తెలిపారు. పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు గురించి మాట్లాడుతున్నావ్ అతను ఎక్కడ పనిచేసిన ప్రతి చోట నీతి నిజాయితీగా పని చేశాడని తెలిపారు. అప్పే చెర్ల భూ తగాదా విషయంలో ఇరు వర్గాల మీద 307 కేసులను నమోదు చేసి జైలుకు పంపించారని తెలిపారు. అతనిని బ్లాక్ మెయిల్ చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అలాంటి పప్పులను ఉడకనీ యమని హెచ్చరించారు. పెద్దవడుగూరు ఎస్సి కానిస్టేబుల్ రామరాజు ని తొత్తుగా వ్యవహరిస్తున్నాడని మొత్తం నియోజక వర్గంలో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. నియోజకవర్గానికి సంబంధిం చిన ప్రతి చిన్న అంశాన్ని నీకు చేరవేసి నీకు తొత్తుగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. అతని గురించి ఒక్క మాటైనా మాట్లాడావా అంటూ ప్రశ్నించారు. వారి కుటుంబం మొత్తం వైఎస్ఆర్సిపి నేతలుగా కొనసాగుతు న్నారని దానిని ఆసరాగా చేసుకుని వ్యవహరిస్తున్నాడు అని మండి పడ్డారు. గంగాదేవి పల్లి కి చెందిన హను మంత రెడ్డి ఒక దళిత నిరుద్యోగికి విద్యుత్ స్టేషన్ లో ఆపరేటర్ ఉద్యోగాన్ని అందిస్తానని రెండు లక్షలు తీసుకున్నాడని అందులో నీకు వాటా కూడా దక్కిందని వారు ఆరోపించారు. రామేశ్వర్ రెడ్డి మూడు హత్యలు చేసి జైలుకు పోయి వచ్చాడని అతని ఏదో స్వాతంత్ర సమరయోధుడుగా నువ్వు మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు కొత్తపల్లి కొత్తపల్లి మల్లికార్జున, విజయ్ కుమార్, షేక్షావలి, హాజీవలి, , టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఈ-శ్రమ కార్డులు అందజేత

కదిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు నిజాం వలి కాలనీలో ఈ శ్రమ్ కార్డులను నమోదు చేయించి పంపిణీ చేసినట్లు సిఐటియు నాయకులు ముస్తాక్, రామ్మోహన్ తెలి పారు. కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల కోసం ఈ -శ్రమ్ కార్డులను ఇస్తుందన్నారు. బీడీ పై విధించే జీఎస్టీ పన్నుల నుంచి బీడీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి కేటాయించాలని డిమాండ్ చేశారు. వేలాదిమంది బీడీ కార్మికులు ఉన్న లేబర్ అధికారుల లెక్కల ప్రకారం పదుల సంఖ్యలో మాత్రమే బీడీ కార్మికులు ఉన్నట్లు రికార్డులలో నమోదు కావడం చాలా అన్యాయం అన్నారు. ప్రభుత్వ మే బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన బీడీ చట్టం 1966 బీడీ సంక్షేమ చట్టం 1976 పునరుద్దించాలన్నా రు. ఈ



కార్యక్రమంలో ఏపీ బీడీ వర్కర్స్, సిగార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మున్ని, హసిం తాజ్, చంద్రకళ,సిఐటియు నాయకులు ఆంజనేయులు, ఫాజిల్, రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ తినండి.. ఆరోగ్యంగా ఉండండి

## - నిర్వాహకుడు సోమనాథ్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్:పౌల్ట్రీ కోళ్ల ఫారం వరదరాజుల రెడ్డి కోళ్లఫామ్ ఆధ్వర్యంలో 200 కేజీల చికెన్ మరియు 2000 గుడ్లతో కూడిన ఉచిత మేళాను సోమనాథ్ రెడ్డి నిర్వహించారు. తాడిపత్రి పట్టణంలోని ఎల్లనూరు రోడ్డులో వరదరాజులు రెడ్డి కోళ్ల ఫామ్ ఆధ్వర్యంలో వెంకోబ్బ కంపెనీ వారు 200 కేజీల చికెన్ పకోడా,చికెన్ కర్రీ, (2000)బాయిల్డ్ ఎగ్స్ ను ఎగ్ మేళా నిర్వహించరు. ఈ ఎగ్ మేళాకు చిన్న పిల్లలు, పెద్దవారు ఆడవారు ముసలి వారు సైతం తినడానికి ఉత్సాహపడ్డారు.సామాజిక మాద్యమలలో జరుగుతున్న దుష్ప్రచారన్ని తిప్పి కొట్టడానికి ఇలా చేశామని నిర్వాహకులు సోమనాథ్ రెడ్డి మీడియాకు తెలియజేశారు మాకు సహకరించిన



మున్సిపాలిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. చికెన్ తినండి ఆరోగ్యంగా ఉండండి అని తెలియజేశారు.



# జనసేన సీనియర్ నాయకులు లక్ష్మీపతికి క్రియాశీలక బాధ్యతలు...

## - జనసేన ఆవిర్భావ దినోత్సవ లాజిస్టిక్ కమిటీ సభ్యునిగా నియామకం..

## - సమర్థవంతంగా పనిచేసి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేస్తాం..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, తిరుపతి నియోజకవర్గ పర్యవేక్షకులు కాయగూరల లక్ష్మీపతికి ఆ పార్టీ అధిష్టానం క్రియాశీలక బాధ్యతలు అప్పగించింది. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మార్చి 14వ తేదీన పిఠాపురం వేదికగా అట్టహాసంగా నిర్వహించనున్న నేపథ్యంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఆ పార్టీ అధిష్టానం వివిధ కమిటీలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఎంతో క్రియాశీలకమైన లాజిస్టిక్ కమిటీ సభ్యునిగా కాయగూరల లక్ష్మీపతికి చోటు లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ అధినేత పవన్ కళ్యాణ్ తనపై ఎంతో ప్రగాఢ విశ్వాసంతో అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని.. తనకు ఈ బాధ్యతలను అప్పగించినందుకు అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాయగూరల లక్ష్మీపతి పేర్కొన్నారు.